


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.


సంపుటి:1 సంచిక:233 గురువారం , 16-10-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# నవంబరు నుంచి క్షేత్రస్థాయిలో తనిఖీలు

- ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నాం
- పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తాం
- ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో సీఎం చంద్రబాబు




**అమరావతి, అక్టోబరు15: (లక్ష్యం న్యూస్)**

ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానని సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని.. పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ వివరాలను సీఎం పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జీఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సీఎం సూచించారు.

**వన్ గవర్నమెంట్ - వన్ సిటిజన్ విధానంతో ప్రభుత్వ సేవలు**

వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్త స్థాయిని అంచనా వేస్తామని సీఎం స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని సీఎం అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్ధవంతంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు. దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సీఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని సీఎం సూచించారు.

**సాంకేతికతతోనే రాజకీయ కుట్రలు బట్టబయలు**

రాష్ట్రంలోని కొన్ని అంశాలను రాజకీయంగా ఉపయోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని.. ఈ తరహా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తుంటే ..ప్రైవేటు పరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. పీపీపీ ద్వారా వచ్చే మెడికల్ కాలేజీల్లో పేద విద్యార్ధులకు అదనంగా మరిన్ని సీట్లు అందుబాటులోకి రావటంతో పాటు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు కూడా కొందరు కుట్రలు చేశారని.. సకాలంలో సాంకేతికత వినియోగించి వారి బండారం బయట పెట్టామన్నారు. ఇప్పుడు నకిలీ మద్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, ఐటీ, ఆర్టీజీఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు.

## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం..

ప్రధాని మోదీ గురువారం నాడు చేపట్టనున్న శ్రీశైలం, కర్నూలు పర్యటనలను అత్యంత విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు కూటమి నేతలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతోందని, దానికి నిదర్శనమే ఇటీవలి గూగుల్ ఒప్పందమని ఆయన అన్నారు.ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ ప్రత్యేక చొరవతోనే గూగుల్ సంస్థ రాష్ట్రానికి ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో కుదిరిన ఈ చారిత్రాత్మక ఒప్పందం వెనుక ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్టు, దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని ఆయన గుర్తుచేశారు.గత ప్రభుత్వ విధ్వంసకర విధానాల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, వాటిని సరిదిద్దడానికే చాలా సమయం పట్టిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. రాయలసీమను పారిశ్రామిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.రేపటి పర్యటనలో ప్రధాని మోదీ రూ.13 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం వివరించారు.

## బాల సరస్వతి దేవి మరణ వార్త నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది: నందమూరి బాలకృష్ణ

**అక్టోబర్ 15 ( లక్ష్యం న్యూస్)**

ప్రముఖ తెలుగు సినిమా గాయకురాలు, నటి రావు బాలసరస్వతి దేవీ(97) అకాల మరణం నన్ను తీవ్రంగా కలచివేసిందని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బాల సరస్వతి దేవీ చిన్ననాటి నుండే కళారంగంలో ప్రవేశించి 1930ల నుండి 1960ల వరకు తెలుగు, తమిళ సినిమాల్లో గాయనిగా నటిగా మంచి పేరు తెచ్చుకున్నారు. తమిళ సినిమాల్లో భక్త కుచేల, బాలయోగిని,తుకారాం వంటి చిత్రాల్లో చిన్నప్పుడే నటించారు. తెలుగు సినిమాల్లో మొదటి ప్లేబ్యాక్ సింగర్‌గా భాగ్యలక్ష్మి చిత్రంలో “ధిన్నె మీద సిన్నోడ” పాటకు స్వరం ఇచ్చి చరిత్ర సృష్టించారు. తెలుగులో షావుకారు, పిచ్చి పుల్లయ్య వంటి ఎన్నో చిత్రాలకు పాటలు పాడి తెలుగు ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. ఆల్ ఇండియా రేడియోలో మొదటి ‘లైట్ మ్యూజిక్’ గాయకురాలిగా ఆమె పేరు తెచ్చుకున్నారు. 2 వేలకుపైగా పాటలు పాడి తెలుగు సినీ చరిత్రలో నిలిచిపోయారు. బాలసరస్వతీదేవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. - **నందమూరి బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యే**


## ఫేక్ ప్రచారంపై మాజీ మంత్రి జోగి రమేష్ ఫిర్యాదు

**విజయవాడ అక్టోబర్ 15( లక్ష్యం న్యూస్)**

నకిలీ మద్యం కేసులో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై వైయస్ఆర్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విజయవాడ సీపీ కార్యాలయానికి మాజీ మంత్రి జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి , రమేష్ యాదవ్ , వరుదు కళ్యాణి , పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు , టి.జె.ఆర్.సుధాకర్ బాబు వెళ్లి పోలీసు కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. నకిలీ మద్యం కేసులో తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిపై విచారణ జరపాలని జోగి రమేష్ సీపీని కోరారు. సోషల్ మీడియా, కొన్ని మీడియా ఛానెల్స్ లో వచ్చే ఫేక్ వార్తలపై చర్యలు తీసుకోవాలని ఆయన సీపీని కోరారు.

# కుట్రలకు కేరాఫ్ అడ్రస్ జగన్ రెడ్డి

## -టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



**మంగళగిరి, అక్టోబర్ 15( లక్ష్యం న్యూస్)**

ఏపీలో చట్టవ్యతిరేక కార్యకలాపాలన్నీ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి తెలిసే జరుగుతున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్ర ఆరోపణ చేశారు. ఒకపక్క రూ. 3,500 కోట్ల భారీ మద్యం స్కాం కేసులో 25 నుంచి 30 మంది ముద్దాయిలు రిమాండ్‌లో జ్యుడీషియల్ కస్టడీలో ఉంటే, ఇప్పుడు కల్తీ మద్యం కేసు తెరపైకి వచ్చిందని పేర్కొన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి చట్టబద్ధంగా ఎన్నికైన కూటమి ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి కల్తీ మద్యం ప్రవేశపెట్టడం కుట్రలో భాగమేనని అన్నారు. ఈ కేసులో జోగి రమేష్ కీలక పాత్ర పోషించారని ఆయన జగన్‌కు అత్యంత సన్నిహితుడని తెలిపారు. నేను ప్రమాణం చేస్తా, నాకు తెలియదు అంటూ జోగి రమేష్ చేస్తున్న ప్రకటనలను ఖండించారు. ఆరోపణలు వస్తే నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి కానీ, ప్రమాణాలు చేయడం బుద్ధి తక్కువ పని అని అన్నారు. జోగి రమేష్ నిజంగా నిర్దోషి అయితే, వెంటనే ‘నార్కో ఎనాలిసిస్’ టెస్ట్‌కు సిద్ధపడి, సిట్‌కు లేఖ రాయాలని ఆయన సవాల్ విసిరారు. జోగి రమేష్ స్నేహితుడు జనార్ధన్ ను దక్షిణాఫ్రికాకు ఎవరు పంపించారు? ఈ కల్తీ మద్యం వ్యవహారంలో సురేష్, జనార్ధన్, జయచంద్రారెడ్డిల మధ్య ఉన్న సంబంధాలు సిట్ దర్యాప్తులో బయటపడతాయని స్పష్టం చేశారు. జగన్ మోహన్ రెడ్డి గారిది మొదటి నుంచీ నేరపూరిత చరిత్ర అని విమర్శించారు. ఎంపీ టికెట్ కోసం సొంత బాబాయ్ (వివేకానంద రెడ్డి) చెంప చెల్లుమనిపించింది జగనేనని అన్నారు. తండ్రి రాజశేఖర రెడ్డి గారు మరణించినప్పుడు, ఆయన శవం ఇంటికి రాకముందే ముఖ్యమంత్రి పదవి కోసం ఎమ్మెల్యేల సంతకాలు సేకరించిన విద్రోహమైన మనస్తత్వం ఆయనదని గుర్తు చేశారు. తన తండ్రి ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకొని అక్రమంగా లక్షల కోట్లు సంపాదించారని, అందుకే సీబీఐ దర్యాప్తులో అరెస్టు అయి దాదాపు 16 నెలలు చంచల్‌గూడ జైలులో ఉన్నారని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం, ప్రజల సానుభూతి కోసం జగన్ మోహన్ రెడ్డి గారు అనేక డ్రామాలు ఆడారని ఆరోపించారు. వివేకానంద రెడ్డి హత్య వెనుక నిజాలు జగన్‌కే తెలుసని హత్యను ‘గుండెపోటు’గా సాక్షి పత్రికలో తప్పుడు ప్రచారం చేయించారని, ఆ తర్వాత ‘నారాసుర రక్త చరిత్ర’ అని విషరాతలు రాయించారని విమర్శించారు. ముఖ్యమంత్రి కావాలనే మోజుతో కోడికత్తితో భుజంపై పొడిపించుకునే కట్టుకథతో ప్రజలను నమ్మించి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఈ కారణంతో ఒక దళితుడి ఐదేళ్లు జైల్లో ఉంచారు. మళ్లీ ముఖ్యమంత్రి కావాలని గులకరాయితో హత్యాయత్నం డ్రామా మొదలుపెట్టారని, అయితే ప్రజలు ఈ నేర ప్రవృత్తిని గమనించి పక్కన కూర్చోబెట్టారని తెలిపారు. తన రాజకీయ కక్షలతోనే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టించారనే తప్పుడు ప్రచారం చేశారని, రాజధానిలో చెరుకుతోటలు తగలబెట్టించింది కూడా జగనేనని పేర్కొన్నారు. రూ. 3,500 కోట్ల మద్యం స్కాంపై సిట్ దర్యాప్తు వేగంగా జరుగుతోందని సీఎం గారికి ధన్యవాదాలు తెలిపారు. నిన్న తిరుపతిలో సిట్ దర్యాప్తులో ఎంపీ మిథున్ రెడ్డి తల్లి స్వర్ణలత గారు ఎండీగా ఉన్న డీకార్డు లాజిస్టిక్స్ కంపెనీ (మద్యం ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ) నుంచి వచ్చిన రూ. 5 కోట్లు మిథున్ రెడ్డి గారి కంపెనీ అయిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌కు తరలించినట్లు అధికారులు కనుగొన్నారని వెల్లడించారు. ఇంత పెద్ద స్కాం ఉన్న ఎంపీ మిథున్ రెడ్డి నీతి, నిజాయితీ గురించి మాట్లాడటానికి ఐక్యరాజ్య సమితికి వెళ్లడం హాస్యాస్పదమని మండిపడ్డారు. గతంలో జగన్ ప్రభుత్వంలో కల్తీ మద్యం తాగి 30 వేల మందికి పైగా హతులయ్యారని, జంగారెడ్డిగూడెంలో 27 మంది చనిపోయినా ఒక్క రూపాయి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదని గుర్తుచేశారు. జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ఈ కుట్రలను వెలికి తీయాల్సిన బాధ్యత సిట్‌పై ఉందని తెలిపారు. కల్తీ మద్యం కేసులో ఐజీ అశోక్ కుమార్ గారి నేతృత్వంలో జరుగుతున్న సిట్ దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, జోగి రమేష్‌తో సహా ఎంత పెద్దవారైన సరే అసలు నేరస్తులను చట్టానికి పట్టించాలని డిమాండ్ చేశారు. రూ. 3,500 కోట్ల మద్యం స్కాంపై విజయవాడ పోలీసు కమిషనర్ నేతృత్వంలో జరుగుతున్న సిట్ దర్యాప్తును వేగవంతం చేసి అసలు నేరస్తులను అరెస్ట్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రజలంతా క్రిమినల్ మనస్తత్వం ఉన్న వ్యక్తికి రాజ్యాధికారం ఇవ్వవద్దని, జగన్ ఐదేళ్ల అరాచక పాలనను గుర్తుంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కెన్యా మాజీ ప్రధాని మృతి..

**(కేరళ నుంచి)**

కెన్యా మాజీ ప్రధాని రైలా ఒడింగా కేరళలో మృతి చెందారు. 80 ఏళ్లు ఉన్న రైలా ఒడింగా ఆయుర్వేద చికిత్స కోసం కేరళకు వచ్చారు. 6 రోజుల క్రితం ఒడింగా తన కుమార్తె, సన్నిహిత కుటుంబ సభ్యులతో కలిసి కేరళలోని కూతట్టుకుళం చేరుకున్నారు. ఆయన ఆసుపత్రిలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఉన్నారు. అయితే, ఈ ఉదయం వాకింగ్ వెళ్లిన ఆయన గుండెపోటుతో మరణించారు.స్థానిక అధికారుల ప్రకారం, రైలా ఒడింగా ఈ ఉదయం వాకింగ్ చేస్తుండగా 6:30 గంటల ప్రాంతంలో గుండెపోటుకు గురయ్యారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. కానీ, ప్రయోజనం లేకుండా పోయింది. ఆయన గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు

## రావు బాల సరస్వతీ దేవి మృతిపట్ల
# వైయస్ జగన్ సంతాపం





**తాడేపల్లి: అక్టోబర్ 15 (లక్ష్యం న్యూస్)**

తెలుగు సంగీత ప్రపంచంలో తన అద్భుత గాత్రంతో ప్రత్యేక ముద్ర వేసిన తొలి సినీ నేపథ్య గాయని రావు బాల సరస్వతీ దేవిగారి మృతి పట్ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఎక్స్ ఖాతా లో పోస్టు చేశారు.

## అన్ని రంగాల్లో ఏపీ నెం.1 ఉండాలనేదే
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం
- గూగుల్ తో పాటు డీలర్ షిప్ లు కూడా ముఖ్యమే
- గతంలో కూల్చేందుకు బుల్డోజర్లు, ఇప్పుడు మాత్రం అభివృద్ధి కోసం!
- మంగళగిరిలో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని ప్రారంభించిన మంత్రి నారా లోకేష్




**మంగళగిరి అక్టోబర్ 15 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

అన్ని రంగాల్లో ఏపీ నెం.గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే మంగళగిరిని అభివృద్ధి పథాన నిలుపుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్ కవేటర్ పెట్టారు. అది చూసినప్పుడు నాకు 2019-24 మధ్య రోజులు గుర్తుకువచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్ ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స కవేటర్స్ ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్ల అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తోంది. మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసే వారు మంగళగిరిలోనే ఉండాలి. సోషల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎకో సిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చా. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయా, నేనేంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నా. ప్రభుత్వం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను.

**మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం**

2024 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేయవద్దని నన్ను చాలా మంది కోరారు. అయినా ఇక్కడి నుంచే పోటీచేసి గెలుస్తానని చెప్పా. 53వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు కోరా. ఏకంగా నన్ను 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి నన్ను శాసనసభకు పంపించారు. ఈ రోజు సీఎం గారు, డిప్యూటీ సీఎం గారు, సహచర మంత్రులను కలిసి మంగళగిరి పని అంటే కాదు అని చెప్పేవారే లేరు. ఇంటి పట్టాలు, వంద పడకల ఆసుపత్రి, స్మశానాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఇది బుల్డోజర్ ను మంచి కార్యక్రమాలకు వినియోగిస్తున్నాం. జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ను మంగళగిరిలో ఏర్పాటుచేస్తాం. ఎంత పని ఒత్తిడి ఉన్నా ముందు మంగళగిరికే ప్రాధాన్యత ఇస్తాను. గూగుల్ ఎంత ముఖ్యమో డీలర్ షిప్ కూడా నాకు అంతే ముఖ్యం.

**గూగుల్ తో పాటు డీలర్ షిప్ లు కూడా ముఖ్యమే**

డీలర్ షిప్ వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఎంతో ముఖ్యం. గూగుల్ లాంటి సంస్థ వస్తే సరిపోదు. వారు భవన నిర్మాణాలు చేయాలంటే ఎకో సిస్టమ్ కావాలి. ఇదే ఎక్స్ కవేటర్, బుల్డోజర్ కూడా అవసరం. దానికి సర్వీస్ సెంటర్ కావాలి. చంద్రబాబు గారిని చూసే నేను ఇది నేర్చుకున్నా. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. డీలర్ షిప్ ల వల్ల కూడా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. మొత్తం ఎకో సిస్టమ్ వస్తే మేం ఇవన్నీ సాధించగలగుతాం. ఇతర డీలర్ షిప్ లను కూడా మంగళగిరి ఏర్పాటుచేస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని కంభంపాటి గారిని కోరుతున్నా. లక్ష్మీ గ్రూప్ ను చూస్తూ పెరిగాను. ఎంతో నిబద్ధత గల సంస్థ. టీడీపీ ఎంతోమంది ఎదుగుదలకు తోడ్పడింది. కంభంపాటి గారు దాదాపు 6వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. సంస్థ మరింత వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాను.

**దేశంలోనే మంగళగిరిని నెం.1గా అభివృద్ధి చేస్తాం**

మంగళగిరి ప్రజలకు అందుబాటులో ఉంటా. దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1 అభివృద్ధి చేస్తాం. వచ్చే నెలలో భూగర్భ డ్రైనేజీ పనులు కూడా ప్రారంభిస్తాం. టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్ మద్దతు ఏపీకి ఉండాలని కోరుకుంటున్నాను. కంపెనీలు ఏపీకి రావడం వెనుక అనేక మంది కృషి ఉంది. అన్ని రంగాల్లో ఏపీ నెం.1 ఉండాలనేదే మా లక్ష్యం అని అన్నారు.

**అనంతరం ఎక్స్ కవేటర్లను కొనుగోలు చేసిన పలువురు కస్టమర్లకు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా తాళాలు అందజేశారు.**

ఈ కార్యక్రమంలో లక్ష్మీ గ్రూప్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ కంభంపాటి రామ్మోహన్ రావు, టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్, లక్ష్మీ గ్రూప్ ఎండీ కె.జయరాం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.భరత్ భూషణ్, ఆపరేషనల్ డైరెక్టర్ కె.వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆరెస్సెస్ చుట్టూ కర్ణాటక రాజకీయాలు

ఒకవైపు ప్రియాంక్ ఖర్గే.. ఇంకోవైపు యతీంద్ర సిద్ధరామయ్య.. ఇద్దరు కాంగ్రెస్ యువ నేతలు ఆల్ ఆఫ్ సడెన్ గా ఆరెస్సెస్ పై విరుచుకుపడడం కర్ణాటక రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. ఒకరు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొడుకు. ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వంలో మంత్రి. మరొకరు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కొడుకు. ఎమ్మెల్సీగా ఉన్నారు. ఒకరు ఆరెస్సెస్ ను బ్యాన్ చేయాలి.. పబ్లిక్ ఈవెంట్లకు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వొద్దంటే.. మరొకరు.. ఆరెస్సెస్, తాలిబాన్ మైండ్ సెట్ ఒకటే అని, హిందూయిజాన్నే మొత్తం తీసుకురావాలనుకుంటోందన్నారు. దీంతో ఒక్కసారిగా అలజడి పెరిగింది. ఉన్నట్లుండి ఈ ఇద్దరూ ఆరెస్సెస్ ను టార్గెట్ చేసుకోవడం వెనుక ఏం జరుగుతోందన్నది కీ ఫ్యాక్టర్ గా మారింది. అసలు కర్ణాటకలో ఆరెస్సెస్ ఉండొద్దు.. ఆ పదమే వినిపించొద్దు.. యూత్ మైండ్ సెట్ పాడు చేస్తున్నారు.. రాజ్యాంగ వ్యతిరేక పనులు చేస్తున్నారంటూ ప్రియాంక్ ఖర్గే కౌంటర్ ఇచ్చారు. సంఘ్ పై విమర్శల వరకు అయితే వివాదం ఉండేది కాదు. ప్రభుత్వ స్థలాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాసిన తర్వాత కర్ణాటకలో రాజకీయ వివాదం చెలరేగింది. కర్ణాటక కాంగ్రెస్ లో సంఘ్ వ్యతిరేక రాగాలు. లేఖలో ఏముందంటే.. ప్రభుత్వ పాఠశాలలు, ఆట స్థలాలు దేవాలయాలలో సంఘ్ శాఖలు, సమావేశాలను నిర్వహించడం ద్వారా పిల్లలు, యువతలో విభజన ఆలోచనలను ఆర్ఎస్ఎస్ వ్యాపింపజేస్తోందని ఆరోపించారు. అలాంటి కార్యక్రమాలు రాజ్యాంగ విరుద్ధమని, జాతీయ ఐక్యతా స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. వాటిని పూర్తిగా బ్యాన్ చేయాలని స్వరం పెంచుతున్నారు. పోలీసుల అనుమతి లేకుండా జరిగే సంఘ్ శాఖల్లో దండ ఉపయోగిస్తారని, కర్రసాములు ఉంటాయని, పిల్లలు, యువతపై చెడు ప్రభావాన్ని చూపుతాయన్నారు ప్రియాంక్ ఖర్గే. అందుకే ప్రభుత్వ గ్రౌండ్లలో, బైఠక్ అనో, సాంఘిక్ అనో ఏ సమావేశం పెట్టినా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలన్నారు. ఆ దిశగానే కర్ణాటకలో కథ ముందుకెళ్లింది. సర్కార్ కూడా సంఘ్ కార్యకలాపాలపై అడుగు ముందుకేస్తోంది. కర్ణాటక కాంగ్రెస్ నేతల్లో సంఘ్ వ్యతిరేక స్వరాలు. ప్రియాంక్ ఖర్గే అక్కడితో ఆగలేదు. ఆర్ఎస్ఎస్ ప్రతిపాదించిన ఫండమెంటలిస్టిక్ భావజాలం కారణంగా భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై షూ విసిరే వాతావరణం ఏర్పడిందన్నారు. రాజ్యాంగం ఆదర్శాలను ? ఐక్యత, సమానత్వం సమగ్రతను ? నిలబెట్టే లక్ష్యంతో పని చేసుకువెళ్దామని, అలాంటి ప్రయత్నాలను నిరోధించే లక్ష్యంతో పని చేసే వ్యక్తులను సంస్థలను అడ్డుకోవాలన్న స్వరాలు కర్ణాటక కాంగ్రెస్ లో పెరుగుతున్నాయి. అయితే కర్ణాటకలో ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలను ప్రైవేట్‌గా నిర్వహించుకోవచ్చుని, ప్రభుత్వ సంబంధిత స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో మాత్రం అనుమతించొద్దంటున్నారు. సంఘ్ ను తాలిబాన్లతో పోల్చిన యతీంద్ర. అటు మల్లికార్జున ఖర్గే కుమారుడు అలా లేఖ రాయగానే.. ఇలా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు యతీంద్ర సిద్ధరామయ్య రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను తాలిబన్లతో పోల్చడం పెను దుమారానికి కారణమైంది. తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకి భారత పర్యటన సందర్భంగా యతీంద్ర ఈ కామెంట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరో కాంగ్రెస్ నాయకుడు బికె హరిప్రసాద్ కూడా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. సో కర్ణాటక కాంగ్రెస్ లో ఇప్పుడు ఆరెస్సెస్ వ్యతిరేక స్లోగన్స్ పెరుగుతున్నాయి. కోరస్ పెరుగుతోంది. ఉన్నట్లుండి ఎందుకిలా? సంఘ్ గురించి ఏం తెలుసు అని బీజేపీ కౌంటర్. సంఘ్ పై కాంగ్రెస్ నేతలు ఇంతలా ఫైర్ అవుతుంటే.. బీజేపీ ఊరుకుంటుందా.. గట్టిగానే కౌంటర్లు ఇస్తోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం, ఆ సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలు తెలియని వారు మాత్రమే ఇలాంటి కామెంట్లు చేస్తారని కర్ణాటక బిజెపి అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర కౌంటర్ ఇచ్చారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రియాంక్ ఖర్గే రాసిన లేఖ ఆయన మూర్ఖత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. కాంగ్రెస్ రెండు మూడు సార్లు ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిందని, కానీ తర్వాత ఆ నిషేధాలను ఉపసంహరించుకుందని విజయేంద్ర అన్నారు. మరి తప్పు లేకపోతే బ్యాన్ ఎందుకు ఎత్తేస్తారని క్వశ్చన్ చేశారు. ఆరెస్సెస్ వ్యతిరేక కామెంట్లు అన్నీ పదవులు కాపాడుకునేందుకు, గాంధీ కుటుంబాన్ని సంతృప్తి పరచడమే లక్ష్యంగా ఉన్నాయంటోంది బీజేపీ. సంఘ్ సేవను ఖర్గే అభినందించారన్న కర్ణాటక బీజేపీ. ఈ డైలాగ్ వార్ సందర్భంగా కర్ణాటక బిజెపి మల్లికార్జున ఖర్గేకు సంబంధించి ఓ ఫోటో షేర్ చేసింది. ఈ ఫోటో **2002** నాటిది. ఇందులో మల్లికార్జున ఖర్గే ఉన్నారు. బెంగళూరులోని నాగవారాలో జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమానికి మల్లికార్జున్ ఖర్గే హాజరైన ఈ పాత ఫోటోను షేర్ చేసింది బీజేపీ. **2002**లో కర్ణాటక హోం మంత్రిగా ఉన్నప్పుడు వెళ్లిన సీన్ ను ఎగ్జాంపుల్ గా చూపింది. మీ నాన్న స్వయంగా క్యాంప్ ను సందర్శించి, సామాజిక సేవా కార్యకలాపాలను అభినందించి, పూర్తి సహకారాన్ని అందిస్తే.. ఇవాళ మీరు కాంగ్రెస్ హైకమాండ్‌ను ఆకర్షించేందుకు షో చేస్తున్నారా అని ప్రియాంక్ ఖర్గేను ఉద్దేశించి కామెంట్ పెట్టింది. ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి వెళ్లాడన్న ప్రియాంక్. అయితే ఈ పోస్ట్ పై ప్రియాంక్ ఖర్గే రియాక్ట్ అయ్యారు. బిజెపి వాదన తప్పుడు ప్రచారం అని కొట్టిపారేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి అప్పటి పోలీస్ కమిషనర్ సాంగ్లియానాతో కలిసి ఆరెస్సెస్ క్యాంప్ సైట్ దగ్గరికి వెళ్లారని పోస్ట్ పెట్టారు. దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి లేదా పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి అని మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారన్న మాటల్ని గుర్తు చేశారు. సో మొత్తంగా కర్ణాటకలో ఇప్పుడు ఆరెస్సెస్ కేంద్రంగా సరికొత్త పొలిటికల్ గేమ్ సడెన్ గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. అటు ఖర్గే కుమారుడు, ఇటు సిద్ధరామయ్య కుమారులిద్దరూ సంఘ్ కు వ్యతిరేకంగా ఒకేసారి రాగం ఎత్తుకోవడంతో తెరవెనుక ఏం జరిగి ఉంటుందా అన్న చర్చ జరుగుతోంది



కవి రాజు త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కార ప్రదాన సభ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, పక్కన కవి జర్నలిస్ట్ బి విల్సన్ డాక్టర్ మూకిరి సుధ, విసికె పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కైలా జయసుధ

# నేడు ప్రపంచ ఆహార దినోత్సవం

ప్రపంచ ఆహార దినోత్సవంను ప్రతి సంవత్సరం ప్రపంచం మొత్తం అక్టోబరు 16 తేదిన జరుపుకుంటారు. దీనికి కారణం 1945 సంవత్సరం అక్టోబరు 16వ తేదిన ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార మరియు వ్యవసాయక సంస్థ స్థాపించబడింది. ఈ సంస్థను ఆంగ్లంలో ఎఫ్ఏఓ ఎఫ్ఏఓ అంటారు. ఎఫ్ఏఓ అనగా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్. ఈ సంస్థ గౌరవార్థం ఈ సంస్థ ఏర్పడిన అక్టోబరు 16 తేదిని ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్ణయించారు. ఈ దినోత్సవాన్ని ప్రపంచ ఆహార కార్యక్రమంతో సహా ఆహార భద్రతకు సంబంధించిన అనేక ఇతర సంస్థలు విస్తృతంగా జరుపుకుంటున్నాయి. ఈ ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమాన్ని మొదటిసారి 1981 లో జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం రోజున ఆహార భద్రతకు సంబంధించిన ఒక్కో సందేశాన్నిస్తున్నారు. మనిషి ప్రాథమిక అవసరాల్లో అతిముఖ్యమైనది ఆహారము . రుచులు , రకాల్ని పక్కనపెడితె తిండిలేనిదే మనుగడ అనేది ఉండదు . ఆహారలేమితో అనేక రకాల జబ్బులు తప్పవు. ఐరాస ఆహార-వ్యవసాయక సంస్థ (ఎఫ్ఎఓ) వ్యవస్థాపక దినమైన 1945 అక్టోబరు 16 వతేదీని ప్రతి యేటా ప్రపంచ ఆహార దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించినది . దీనిని మొదటి సారి 1981 లో జరుపుకున్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం నవంబర్ 1979లో జరిగిన సంస్థ యొక్క 20వ జనరల్ కాన్ఫరెన్స్‌లో ఎఫ్ఏఓ యొక్క సభ్య దేశాలచే స్థాపించబడింది. మాజీ హంగేరియన్ వ్యవసాయం మరియు ఆహార మంత్రి డాక్టర్ పాల్ రోమానీ నేతృత్వంలోని హంగేరియన్ ప్రతినిధి బృందం 20వ సెషన్‌లో క్రియాశీల పాత్ర పోషించింది. ఎఫ్ఏఓ కాన్ఫరెన్స్ మరియు డబ్ల్యుఎఫ్డి ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఆలోచనను సూచించింది. పేదరికం మరియు ఆకలి వెనుక ఉన్న సమస్యలపై అవగాహన పెంచడం ద్వారా 150 కంటే ఎక్కువ దేశాలలో ఇది ప్రతి సంవత్సరం గమనించబడింది. 1981 నుండి, ప్రపంచ ఆహార దినోత్సవం చర్యకు అవసరమైన ప్రాంతాలను హైలైట్ చేయడానికి మరియు సాధారణ దృష్టిని అందించడానికి ప్రతి సంవత్సరం విభిన్న థీమ్‌ను స్వీకరించింది. ఎఫ్ఏఓ వార్షికోత్సవాన్ని స్మరించుకోవడానికి మరియు ప్రచారం చేయడానికి ప్రతి సంవత్సరం ప్రపంచ ఆహార దినోత్సవ పతకాలను జారీ చేసింది. చాలా ఇతివృత్తాలు వ్యవసాయం చుట్టూ తిరుగుతాయి ఎందుకంటే వ్యవసాయంలో పెట్టుబడి మాత్రమే – విద్య మరియు ఆరోగ్యానికి మద్దతుతో – ఈ పరిస్థితిని మలుపు తిప్పుతుంది. ఆ పెట్టుబడిలో ఎక్కువ భాగం ప్రైవేట్ రంగం నుండి రావాలి , ప్రభుత్వ పెట్టుబడి కీలక పాత్ర పోషిస్తుంది, ప్రత్యేకించి ప్రైవేట్ పెట్టుబడిపై దాని సులభతరం మరియు ఉత్తేజపరిచే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వ్యవస్థలలో చోదక శక్తిగా వ్యవసాయానికి ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, ఈ కీలక రంగం పెట్టుబడికి తరచుగా కొరతగా ఉంది. ప్రత్యేకించి, వ్యవసాయానికి విదేశీ సహాయం గత 20 సంవత్సరాలలో గణనీయమైన క్షీణతను చూపించింది. 1981: ఆహారానికి మొదటి స్థానం1982: ఆహారం మొదట వస్తుంది, 1983: ఆహార భద్రత, 1984: వ్యవసాయంలో మహిళలు, 1985: గ్రామీణ పేదరికం, 1986: మత్స్యకారులు మరియు మత్స్యకార సంఘాలు, 1987: చిన్న రైతులు, 1988: గ్రామీణ యువత, 1989: ఆహారం మరియు పర్యావరణం, 1990: భవిష్యత్తు కోసం ఆహారం, 1991: జీవితానికి చెట్లు, 1992: ఆహారం మరియు పోషణ, 1993: ప్రకృతి వైవిధ్యాన్ని పెంపొందించడం, 1994: జీవానికి నీరు, 1995: అందరికీ ఆహారం, 1996: ఆకలి మరియు పోషకాహార లోపంతో పోరాటం, 1997: ఆహార భద్రతలో పెట్టుబడి, 1998: మహిళలు ప్రపంచాన్ని పోషించారు, 1999: ఆకలికి వ్యతిరేకంగా యువత, 2000: ఆకలి నుండి విముక్తి పొందిన సహస్రాబ్ది, 2001: పేదరికాన్ని తగ్గించడానికి ఆకలితో పోరాడండి, 2002: నీరు: ఆహార భద్రతకు మూలం, 2003: ఆకలికి వ్యతిరేకంగా అంతర్జాతీయ కూటమి కోసం కలిసి పని చేయడం, 2004: ఆహార భద్రత కోసం జీవవైవిధ్యం, 2005: వ్యవసాయం మరియు సాంస్కృతిక సంభాషణ, 2006: ఆహార భద్రత కోసం వ్యవసాయంలో పెట్టుబడి, 2007: ఆహార హక్కు, 2008: ప్రపంచ ఆహార భద్రత: వాతావరణ మార్పు మరియు బయోఎనర్జీ యొక్క సవాళ్లు, 2009: సంక్షోభ సమయాల్లో ఆహార భద్రతను సాధించడం, 2010: ఆకలికి వ్యతిరేకంగా యునైటెడ్, 2011: ఆహార ధరలు – సంక్షోభం నుండి స్థిరత్వం వరకు, 2012: వ్యవసాయ సహకార సంఘాలు – ప్రపంచానికి ఆహారం అందించడంలో కీలకం, 2013: ఆహార భద్రత మరియు పోషణ కోసం సస్టైనబుల్ ఫుడ్ సిస్టమ్స్, 2014: కుటుంబ వ్యవసాయం : "ప్రపంచానికి ఆహారం ఇవ్వడం, భూమిని చూసుకోవడం, 2015: "సామాజిక రక్షణ మరియు వ్యవసాయం: గ్రామీణ పేదరికం యొక్క చక్రాన్ని విచ్ఛిన్నం చేయడం ", 2016: వాతావరణ మార్పు : "వాతావరణం మారుతోంది. ఆహారం మరియు వ్యవసాయం కూడా తప్పనిసరి", 2017: వలసల భవిష్యత్తును మార్చండి . ఆహార భద్రత మరియు గ్రామీణాభివృద్ధిలో పెట్టుబడి పెట్టండి, 2018: "మన చర్యలు మన భవిష్యత్తు, 2030 నాటికి ప్రపంచ ఆకలిని అంతం చేయడం సాధ్యం", 2019: "మా చర్యలు మా భవిష్యత్తు, జీరో హంగర్ వరల్డ్ కోసం ఆరోగ్యకరమైన ఆహారం", 2020: "ఎదుగు, పోషణ, నిలకడ. కలిసి", 2021: "ఆరోగ్యకరమైన రేపటి కోసం ఇప్పుడు సురక్షితమైన ఆహారం", 2022: "ఎవరినీ వదిలిపెట్టవద్దు", 2023: "నీరు ప్రాణం, నీరు ఆహారం",2024 "మెరుగైన జీవితం మరియు భవిష్యత్తు కోసం ఆహార హక్కు",2025 ప్రపంచ ఆహార దినోత్సవం యొక్క థీమ్ "మంచి ఆహారం మరియు మెరుగైన భవిష్యత్తు కోసం చేతులు కలుపుదాం"అప్పటి నుంచి క్రమం తప్ప కుండా ప్రతి సంవత్సరం ఒక్కో సందేశాన్ని ఇది ముందుకు తెస్తుంది. 150కి పైగా దేశాల్లో, ఈవెంట్‌లు ప్రపంచ ఆహార దినోత్సవాన్ని సూచిస్తాయి. ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఈవెంట్‌ల ఉదాహరణలు జాబితా చేయబడ్డాయి. 1945లో ఐక్యరాజ్యసమితి యొక్క ఎఫ్ఏఓ స్థాపించబడిన తేదీని పురస్కరించుకుని ప్రపంచ ఆహార దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది భారతదేశంలో కూడా అనుసరించబడుతుంది.

## ఎంపిఎం పీజీ కళాశాల

### నందు క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్







**నరసరావుపేట అక్టోబర్ 15 (లక్ష్యం న్యూస్)::**
కేసానుపల్లిలోని మేదరమెట్ల అంజమ్మ మస్తాన్ రావు పీజీ కళాశాలలో 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను బెంగళూరులోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ "క్యాస్పైడర్స్" ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య మాట్లాడుతూ, విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలను అంచనా వేసేందుకు వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ మరియు పర్సనల్ ఇంటర్వ్యూ దశల్లో ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆమె వెల్లడించారు. కళాశాల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ వీరిలో 5 మంది ఎం.బి.ఏ మరియు 5 మంది ఎం.సి.ఏ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.4 లక్షల వరకు లభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సాదినేని రామారావు వివరించారు. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జె. రవిశంకర్, విభాగాధిపతులు నవీన్, సితార తదితరులు పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## నాయుడు గారి మిలటరీ హోటల్ ప్రారంభం



**గుంటూరు అక్టోబర్ 15 లక్ష్యం ప్రతినిధి**
నోరూరించే నాన్ వెజ్ వంటకాల రుచులను రాజధాని వాసులంతా ఆస్వాదించాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి పిలుపునిచ్చారు. కార్పొరేటర్ బాబు, హోటల్ నిర్వాహకులు అనిల్ తో కలిసి బుధవారం ఆమె, కృష్ణ నగర్ జూట్ మిల్ ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన నాయుడు గారి మిలటరీ హోటలను లాంఛనంగా ప్రారంభించారు. హోటల్లోని వివిధ విభాగాలను పరిశీలించారు. వివిధ వంటకాల రుచులను పరిశీలించి ఆస్వాదించారు. నోరూరించే వంటకాలను ప్రతి ఒక్కరూ ఆరగించి ఆనందించాలని కోరారు. వెజ్ నాన్ వెజ్ తో పాటు వివిధ ఫుడ్స్ ను అందుబాటులో ఉంచడం, కూల్డ్రింక్స్ ను అందుబాటులో ఉంచడం పట్ల నిర్వాహకులను అభినందించారు. రాజధాని స్థాయిలో హోటల్ను అత్యున్నత ప్రమాణాలతో ఆహ్లాదంగా ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేసి, మధ్య, ఉన్నతశ్రేణికి అనుగుణంగా వివిధ వెరైటీస్ వంటకాలతో హోటల్ను అందుబాటులోకి తేవడం పట్ల హర్షం తెలియజేశారు. గుంటూరు ప్రజలే కాకుండా యావత్ రాజధాని ఆహార ప్రియులంతా, నాయుడు గారి మిలటరీ హోటల్లు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాధవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు అనిల్, కార్పొరేటర్ బాబు మాట్లాడారు. సౌత్ నార్త్ ఇండియన్ వంటకాలతో పాటు వివిధ రకాల వంటకాలను, భోజన ప్రియులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్

### GST 2.0 ప్రయోజనాలు వివరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు







**నరసరావుపేట అక్టోబర్ 15 (లక్ష్యం న్యూస్)::**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన 'సూపర్ %+ూ% – సూపర్ సేవింగ్స్' అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వినకొండ రోడ్ లో గల %=ఔజ% బస్సు స్టాండ్ లో, క్యాంటిన్ లో, షాపులో, ప్రయాణికుల కి ,వ్యాపారస్తులకి %+ూ% తగ్గింపు పై అవగాహనలో తెలుపుతూ, ప్లాస్టిక్ రహిత నరసరావుపేట గా తీర్చిదిద్దే క్రమంలో ప్లాస్టిక్ రద్దు చేయాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ వ్యాపారస్తులందరికీ తెలియజేశారు, ఈ కార్యక్రమం ద్వారా గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (%+ూ%) 2.0 సంస్కరణల ప్రయోజనాలు, ప్రత్యేకించి ఎలక్ట్రానిక్ వస్తువులపై తగ్గిన పన్ను రేట్లు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిన %+ూ% సంస్కరణల లబ్ధాలను ప్రతి ఇంటి దాటిపొందేలా చేయడానికి రూపొందించబడింది. సోనోవిజన్ ఎలక్ట్రానిక్స్, విజేత ఎలక్ట్రానిక్స్, ఆర్ఆర్ డిజిటల్ అండ్ ఫర్నిచర్స్ వంటి స్థానిక వ్యాపారులు తమ ప్రొడక్ట్‌లను ప్రదర్శించారు. టీవీలు, ఫ్యాన్స్‌లు, రిఫ్రిజిరేటర్లు, డిజిటల్ గాడ్జెట్‌లు, ఫర్నిచర్ వంటి వస్తువులు ఎగ్జిబిషన్‌లో ఆకర్షణీయంగా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ "%+ూ% 2.0 సంస్కరణల ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువులపై పన్ను రేట్లు గణనీయంగా తగ్గాయి. గతంలో 18% నుంచి 28% వరకు ఉండేవి, ఇప్పుడు చాలా వస్తువులకు 5% నుంచి 12% వరకు మాత్రమే వర్తిస్తున్నాయి. ఉదాహరణకు మొబైల్ ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లపై 18% %+ూ% ఉండగా, ఇప్పుడు 12%కి తగ్గింది. టీవీలు, రిఫ్రిజిరేటర్ల వంటి లార్జ్ అప్లయన్స్‌లపై 28% నుంచి 18%కి, చిన్న అప్లయన్స్‌లపై 12% నుంచి 5%కి డౌన్ అయింది. ఈ తగ్గింపులు వినియోగదారులకు రూ.5,000 నుంచి రూ.20,000 వరకు సేవింగ్స్ చేస్తాయి. విద్యార్థులు, పౌరులు ఈ ప్రయోజనాలను పూర్తిగా అనుభవించాలి" అని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక వ్యాపారులు తమ ప్రొడక్ట్‌లను తక్కువ ధరలకు అమ్ముతూ %+ూ% 2.0 ప్రయోజనాలను ప్రజలకు అందజేస్తున్నారు. నరసరావుపేట లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు సూచించారు.



**గిద్దలూరు అక్టోబర్15 లక్ష్యం ప్రతినిధి**
ఈరోజు గిద్దలూరు పట్టణంలో మన మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంఘం అధ్యక్షులు గుడిసె మహబూబ్ బాషా ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని ఆలీంలు హఫీజ్లు, మరియు ముస్లిం జమాత్ అందరూ కలిసి ఏపీజే అబ్దుల్ కలాం గారి విగ్రహానికి పూలమాల అలంకరిం చారు ఈ కార్యక్రమంలో గుడిసె మహబూబ్ బాషా మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం గారి సేవలో మన భారతదేశానికి చిరస్థాయిగా మిగిలిపోతాయని ఆయన భారతదేశానికి మొట్టమొదట అగ్ని క్షిపనిని కనుగొన్న గొప్ప శాస్త్రవేత్తని అలాగే భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసే ప్రపంచ దేశాలలోనే మంచి పేరును గడించి మన భారతదేశానికి గొప్ప పేరు ప్రతిష్టలు తెచ్చారని ఆయన సేవలు మరపురానివని అటువంటి మహానుభావుడు మరల జన్మించడని ఆయన 94 జయంతి సందర్భంగా కొని యాడారు ఈ కార్యక్రమంలో లియాకతాళి ,మౌలానా అబ్దుల్ హక్, మౌలానా అబ్దుల్ రషీద్, ఆఫీస్ ఉస్మాన్, మౌలానా గఫార్, చాంద్ భాషా, ఆలీబాబా ,సయ్యద్ నాయబ్ రసూల్, జమాలుద్దీన్ మరియు ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు

### సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక...

# అందరం గర్వపడాల్సిన సమయం

- 20లక్షల ఉద్యోగాల సాధనకు కట్టుబడి నిరంతరం శ్రమిస్తున్నాం - ఇకపై ప్రాజెక్టులకు సంబంధించి ప్రతివారం ఎనౌన్స్ మెంట్లు ఉంటాయి - 17నెలల్లో ఇన్వెస్టిమెంట్ ఎట్రాక్ట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తయారుచేశాం - గూగుల్ వాళ్లకు కూడా రాష్ట్రానికి రావద్దని మెయిళ్లు పెట్టారు.... - వైసిపి రాష్ట్రానికి హానికరం... వారి వల్ల అంతా విధ్వంసమే - విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



**మంగళగిరి అక్టోబర్ 15 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

చరిత్ర సృష్టించాలన్నా, తిరగరాయాలన్నా కేవలం చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఉండవల్లి నివాసంలో బుధవారం ఉదయం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... చంద్రబాబుగారు 2014-19 నడుమ ఇండియా లార్జెస్ట్ ఆటోమోటివ్ ఎఫ్ డిఐ కియా తెచ్చారు. ఇప్పుడు ఆ చరిత్రను తిరగరాస్తున్నాం. ఇండియా సింగిల్ లార్జెస్ట్ ఎఫ్ డిఐ ఇన్వెస్టిమెంట్ ఇన్ హిస్టరీ, ఎపిలో గూగుల్ 15బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతుంది. అమెరికా వెలుపల గూగుల్ లార్జెస్ట్ డేటా సెంటర్ ఇది. అనేక దేశాలు, రాష్ట్రాల్లో అధ్యయనం చేసి ఎపికి వెళ్తేనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ వల్ల పెట్టుబడి పెట్టగలం, ఇబ్బంది ఉండదని గ్రహించి వారు రాష్ట్రానికి వచ్చారు. గూగుల్ రాక ఎపి గెలుపు కాదు, భారతదేశం గెలిచింది. గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చినవిధంగానే... ఇప్పుడు గూగుల్ విశాఖ రూపురేఖలు మార్చబోతోంది. ఇది కేవలం ఒక్క డాటా సెంటర్ గురించి మాత్రమే కాదు. కేబుల్ ల్యాండింగ్ స్టేషన్, రెన్యువబుల్ ఎనర్జీ, ఎఐకి సంబంధించి అనేక అనుబంధ కంపెనీలు విశాఖకు వస్తాయి. కొన్ని నివేదికల ప్రకారం దీనిద్వారా 25రెట్ల ఆర్థిక ప్రభావం ఉంటుంది. అలాంటి ఎకనమిక్ యాక్టివిటీ గూగుల్ చేయబోతోంది. ఈ ఒక్క పెట్టుబడివల్ల 1,88,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థపై అయిదేళ్లలో రూ.48వేలకోట్ల ప్రభావం చూపుతుంది.

**గూగుల్ కోసం చట్టాల్లో సవరణలు చేశాం**

సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖకు వచ్చినపుడు డాటాసెంటర్ స్థలం చూపించాను. నెలతర్వాత నేను అమెరికా గూగుల్ క్లౌడ్ లీడర్ షిప్ ను కలిశాను. అనంతరం నవంబర్ లో వారు ముఖ్యమంత్రిగారిని కలిశారు. ఆ సమయంలో గూగుల్ ప్రతినిధి బృందం ఎపిలో కాకుండా దేశంలోనే కొన్ని చట్టాలను సవరించాలని కోరారు. దీనిపై నేను అశ్వనీ వైష్టవ్ దృష్టికి తీసుకెళ్లాను. ఈ అంశంపై ముఖ్యమంత్రి గారు పలుమార్లు నిర్మలా సీతారామన్ ను కలిశారు. ప్రధాని మంత్రి గారిని గూగుల్ పెట్టుబడిపై రెండుసార్లు కలసి చర్చించిన తర్వాత చట్టాల్లో అవసరమైన సవరణలు చేశారు. అందువల్లే ఇంతపెద్ద ఇన్వెస్టిమెంట్ ఎపికి, భారతదేశానికి వచ్చింది. ఐటి సెక్రటరీ భాస్కర్, కార్తికేయ మిశ్రా వంటి సీనియర్ అధికారులు ఈ ప్రాజెక్టు కోసం గ్రౌండ్ వర్క్ చేశారు. అందరం కలసికట్టుగా సమన్వయంతో పనిచేసి విశాఖపట్నానికి ఈ భారీ పెట్టుబడి తెచ్చాం. ఎపి సాధించింది, భారతదేశం సాధించింది, ఇది అందరం గర్వపడాల్సిన సమయం. ఈరోజు ప్రపంచమంతా భారతదేశం గురించి మాట్లాడుతోంది. భారీ పెట్టుబడి ఆంధ్రప్రదేశ్ కు ఎలా వచ్చిందని చర్చించుకుంటున్నాం.

**అభివృద్ధి వికేంద్రీకరణే మా లక్ష్యం**

మా లక్ష్యం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ. కియామోటారుతో అనంతపురాన్ని మొబిలిటీ వ్యాలీగా చేసి చూపించాం. నార్త్ అనంతపురం, కర్నూలులో ఇప్పటికే పెద్దఎత్తున రెన్యువబుల్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజి పెట్టుబడులు వస్తున్నాయి. కర్నూలులో రెండు కొత్త సిమెంట్ ఫ్యాక్టరీలకు అనుమతులు ఇచ్చాం. మరో అయిదారు సిమెంట్ ఫ్యాక్టరీలు తెస్తాం. చిత్తూరు, కడపజిల్లాల్లో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటికే అనేక పెట్టుబడులు వచ్చాయి. నెల్లూరు జిల్లా శ్రీసిటీలో మా ప్రభుత్వం వచ్చాక అనేక పెట్టుబడులు తీసుకువచ్చాం. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టింది. ఇప్పటికే దేశంలో 50శాతం ఎసిలు ఎపిలో తయారవుతున్నాయి, డైకిన్, బ్లూస్టార్ విస్తరణకు వెళ్తున్నారు, అవి పూర్తయితే 80శాతానికి చేరుకునే అవకాశం ఉంది. స్పేస్ సిటీ రావాలన్న ఉద్దేశంతో ఇండియా స్పేస్ ఎక్స్ సంస్థ స్కై రూట్ కు 300 ఎకరాలు, ఎకరా 5లక్షలకు ఇచ్చాం. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ సిబిజి పై పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ వస్తోంది. జనవరి నుంచి క్వాంటమ్ కంప్యూటర్ కు సంబంధించి ఎకోసిస్టమ్ ఇక్కడకు తీసుకువస్తున్నాం. ఉభయగోదావరి ఆక్వా పరిశ్రమలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. డిఫెన్స్ సంస్థలను తీసుకువస్తున్నాం.

**ఉత్తరాంధ్రకు భారీఎత్తున పెట్టుబడులు**

ఉత్తరాంధ్రకు భారీఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ వారి ఇండియా లార్జెస్ట్ స్టీల్ ప్లాంట్, గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, రహేజా, రహేజా వంటి నిర్మాణసంస్థలు, మెడికల్ డివైస్, ఫార్మా సంస్థలు వచ్చాయి. అన్నిప్రాంతాలను సమగ్రాభివృద్ధి చేసి 2024నాటికి ఎపిని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది. క్లస్టర్ బేస్డ్ విధానంలో వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ తో ముందుకెళ్తున్నాం. 100 కి.మీ.ల పరధిలో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. ప్రధాన సంస్థల అనుబంధ యూనిట్లన్నీ ఆ చుట్టుపక్కల వచ్చేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం. హారిజంటల్ విభాగంలో స్కిల్ డెవలప్ మెంట్, ఎక్విప్ మెంట్, టెస్టింగ్ వంటివాటికి ప్రాధాన్యతనిస్తున్నాం. అందుకే జోన్ లవారీగా అభివృద్ధి చేస్తున్నాం. క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ తో ముందుకెళుతున్నాం.

**ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా గ్రేటర్ విశాఖ**

గ్రేటర్ విశాఖ ఎకనమిక్ కారిడార్ ను 1ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలన్నదే మా లక్ష్యం. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమించి, ఇంటిగ్రేటెడ్ ప్రణాళికలు (ఎయిర్ పోర్టు, రైల్వే, రహదారులు) రూపొందిస్తున్నాం. హైదరాబాద్ అభివృద్ధికి 30ఏళ్లు పడితే, పదేళ్లలోనే విశాఖను అదేతరహాలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. విశాఖ, అమరావతి, రాయలసీమ ఎకనమిక్ కారిడార్ లను ప్రపంచస్థాయి అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. దీనిపై ముఖ్యమంత్రి గారు స్పష్టత ఇచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ఎపి నెం.1గా నిలబడుతుంది. ఎంఓయులను పట్టించుకోకుండా నేరుగా ఎగ్జిక్యూషన్ కే వెళుతున్నాం. ఆర్సెలర్ మిట్టల్ తో ఇప్పటికీ ఎంఓయు లేదు, నవంబర్ లో భూమి పూజ చేస్తున్నాం. టిసిఎస్ కు ఎంఓయు లేకపోయినా నవంబర్ లో ప్రారంభించబోతున్నాం.

**ఐటి రంగంలో 5లక్షల ఉద్యోగాలు**

రాష్ట్రానికి వచ్చే ప్రాజెక్టులపై నిరంతరం ఫాలో అప్ చేస్తున్నాం. చాలామంది దావోస్ వెళ్లి ఏంచేశారని అడిగారు. దావోస్ లో గూగుల్ క్లౌడ్ సిఇఓను ముఖ్యమంత్రి గారు కలిశారు. నేను ముంబాయి వెళ్లినపుడు టిసిఎస్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తో పలు ప్రాజెక్టుల పురోగతిపై చర్చించాను. పెట్టుబడుల కోసం క్రియాశీలకంగా, చురగ్గా ముందుకెళుతున్నాం. టాప్ -10 ఇన్వెస్టర్స్ లిస్ట్ నా బ్యాగులోనే ఉంటుంది. ప్రతివారం వాటిని మా కార్యాలయం ఫాలో అప్ చేస్తుంది. ప్రతి ప్రాజెక్టుకు ఒక వాట్సాప్ గ్రూప్ కూడా ఏర్పాటుచేశాం. రిలయన్ సిబిజి పరిశ్రమకు ఒక వారం అప్ డేట్ రాకపోతే నేనే రంగంలోకి దిగుతున్నా. బాబు సూపర్ 6 తొలి హామీ 20లక్షల ఉద్యోగాలకు కట్టుబడి ఉన్నాం. ఈ లక్ష్యసాధనకు అహర్నిశలు కష్టపడుతున్నాం. ఒక్క ఐటి రంగంలోనే 5లక్షల ఉద్యోగాలు కల్పించాలని చాలెంజ్ గా తీసుకున్నాం. రాబోయేరోజుల్లో ప్రతి వారం కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన ఎనౌన్స్ మెంట్ ఉంటాయి. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు 17నెలలు మంత్రులందరం కలసి పనిచేస్తున్నాం, అహర్నిశలు కష్టపడుతున్నాం. 2019-24 నడుమ ఎవరూ ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చేవారు కాదు. వారి హయాంలో కేవలం విధ్వంసమే. మేం వచ్చాక 17నెలల్లో ఇన్వెస్టిమెంట్ ఎట్రాక్ట్ స్టేట్ గా ఎపి మారింది. ఇందుకు ప్రధాన కారణం డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ కారణం. ఢిల్లీలో ప్రధాని ప్రధాని మోడీ, ఎపిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కలసికట్టుగా కృషిచేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం సంస్కరణలు తేగా, ఒక్క ఫోన్ కొడితే ఎపిలో అమలు చేస్తారనే నమ్మకం వారిలో కలిగింది. లేబర్ రిఫామ్స్ ను కేవలం 15రోజుల్లో చేసి చూపించాం. మేం అనుకున్నది సాధించాలంటే ప్రజల సహకారం చాలా అవసరం. ఎపిని అన్నిరంగాల్లో నెం.1గా చేసేందుకు ప్రజలు మాతో కలసిరావాలని మంత్రి లోకేష్ కోరారు.

**చంద్రబాబు విజన్ తోనే పెట్టుబడుల రాక**

విలేకరుల ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... విశాఖలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రత్యేక కారిడార్ ఏర్పాటుచేశాం. గూగుల్ డాటా సెంటర్ భారీఎత్తున బహుళ ఆర్థిక ప్రభావం చూపుతుంది. ఈ ప్రభావం 25రెట్లవరకు ఉండవచ్చని అంచనా. విజనరీ లీడర్ వల్లే ఇది సాధ్యమైంది. మేము టిసిఎస్, కాగ్నిజెంట్ లకు మాత్రమే ఎకరా రూపాయికి భూములిచ్చాం. ఇంకెవరికైనా ఇచ్చామని నిరూపిస్తే రాజీనామా చేస్తానని కౌన్సిల్ లో చాలెంజ్ చేశా. ఆ రెండు సంస్థలు 25వేల ఉద్యోగాలు కల్పిస్తాయి, వాటివల్ల 15వేల కోట్ల విలువైన ఆర్థిక కార్యకలాపాలు సాగుతాయి. వీటివల్ల యావత్తు ఎకో సిస్టమ్ లో మార్పు వస్తుంది. హైదరాబాద్ లో రహేజాకు నాలెడ్జి సిటీ ఎందుకు అన్నారు, ఈరోజు అక్కడ లక్షమంది పనిచేస్తున్నారు. విమర్శకుల మాట వింటే అది వచ్చేది కాదు. చంద్రబాబు విజన్ ఉంది కాబట్టే పెట్టుబడులు రప్పించగలుగుతున్నాం. ప్రజలు విజనరీకి, ప్రిజనరీకి తేడా గమనించాలి. చంద్రబాబు కృషివల్ల ఎపి తలసరి ఆదాయం పెరిగింది. గతంలో విజన్ 2020 అమలుతో హైదరాబాద్ అనూహ్యంగా అభివృద్ధి సాధించింది. సైబరాబాద్, ఐఎస్ బి, శంషాబాద్ ఎయిర్ పోర్టు విజన్ తోనే సాధ్యమయ్యాయి. ఈరోజు తెలంగాణా ఆదాయంలో ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టుతోనే 12శాతం వాటావస్తోంది. ప్రిజనరీ లక్షణం వచ్చిన పెట్టుబడులు చెడగొట్టడం, తరిమేయడం. డేటా సెంటర్ తో ఏదో అయిపోతుందని ప్రచారం చేస్తున్నారు. టిసిఎస్, కాగ్నిజెంట్ పై వైసిపి వాళ్లతో పిల్ వేయించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తే సమస్య ఏమిటో అర్థం కావడం లేదు.

వచ్చేనెలలో కీలక ఎనౌన్స్ మెంట్స్

నవంబర్ లో మరికొన్ని కీలక ఎనౌన్స్ మెంట్ ఉంటాయి. విమర్శకుల మాటలు పట్టించుకుంటే ఆనాడు హైదరాబాద్ కు ఐఎస్ బి వచ్చేది కాదు. ఈరోజు ఒక్క ఇన్వెస్టిమెంట్ పక్కరాష్ట్రానికి వెళ్తుంటే నేనే రంగంలోకి దిగుతున్నా. వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ అయితేనే వైబ్రంట్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. నవంబర్ లో శుభవార్తలు ఉంటాయి. గూగుల్ సంస్థ సౌత్ ఈస్ట్ ఏసియాలో పెట్టుబడి పెట్టాలని భావించినపుడు నేను వారిని అప్రోచ్ అయ్యాను. గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో సంప్రదించాను. కేంద్రం, రాష్ట్రాల్లో 3,4 పాలసీ సమస్యలు ఉంటే పరిష్కరించాం. ఎపిలో ఇప్పుడు డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. మేము ఇతర రాష్ట్రాలతో పెట్టుబడుల విషయంలో పోటీ పడుతున్నాం. గూగుల్ రాకతో భారత్ గెలిచింది. మేకిన్ ఇండియా పాలసీపై ప్రధాని సీరియస్ గా పనిచేస్తున్నారు. పరిశ్రమలకోసం ఇతర రాష్ట్రాలతో పోటీపడటంలో తప్పులేదు.

**ఆనాడు ప్యాలెస్ తప్ప ఒక్క పెట్టుబడిలేదు**

జగన్మోహన్ రెడ్డి హయాంలో రూ. 700 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు తప్ప రాష్ట్రానికి ఒక్క పెట్టుబడి రాలేదు. మేం వచ్చాక టిసిఎస్, ఎఎన్ఎస్ఆర్, సత్వా వంటి ఎన్నో పరిశ్రమలు తెచ్చాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తున్నాం. ఆరోజు ఐటి మంత్రినిపెట్టుబడుల గురించి అడిగితే కోడిగుడ్డు కథలు చెప్పారు. విశాఖ ఐటి కంపెనీల ప్రతినిధులు కేవలం బస్సులు వేయమంటే అది కూడా చేయలేకపోయాడు. మేం వచ్చిన వెంటనే బస్సులు వేశాం. ఆయనకు డేటా సెంటర్ల గురించి ఏమి తెలుసు? విశాఖలో వైసిపి హయాంలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పెట్టారు. అప్పుడు కంపెనీ పేర్లు అడిగితే ఒక్క పేరు చెప్పలేకపోయారు. మేం కూడా వచ్చేనెలలో పార్టనర్ షిప్ సమ్మిట్ పెడుతున్నాం. అయితే ఆ సమ్మిట్ కోసం ఆగకుండా వేగంగా ముందుకు వెళ్తున్నాం. గూగుల్ సంస్థ అయిదేళ్లలో 15 బిలియన్లు పెట్టుబడి పెడుతుంది. వారికి డేటా సెంటర్ పాలసీ ప్రకారం క్యాపిటల్ సబ్సిడీ ఇస్తాం. ఎపిఈఆర్ సి నిర్ణయించిన టారిఫ్ పై విద్యుత్ సబ్సిడీ ఇస్తాం.

ఎపిలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్

ఎపిలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ రాష్ట్రానికే కాదు, దేశానికే తలమానికం. గూగుల్ ను రప్పించేందుకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారు పూర్తిస్థాయి మద్దతునిచ్చారు. విమానయాన పాలసీ, టెలికం రెగ్యులేషన్ పాలసీల మార్పుతో ఈరోజు దేశవ్యాప్తంగా ఆయారంగాలు అభివృద్ధి సాధించాయి. జాతీయ ప్రయోజనాల విషయంలో కేంద్రంతో కలసి పనిచేశాం. ముమ్మందు ఎంతో వేగంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వచ్చాక విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకున్నాం. బిపిసిఎల్ రిఫైనరీకి శంకుస్థాపన చేయబోతున్నాం. వచ్చేనెలలోనే ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు భూమిపూజ చేయబోతున్నాం, 17నెలల్లోనే ఇన్ని పనులు చేయగలిగాం. రాష్ట్ర యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఎకోసిస్టమ్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. మెయిన్ హబ్ అమరావతిలో, నోడ్స్ మేజర్ సిటీల్లో పెట్టాం. సమర్థవంతంగా పనిచేసేందుకు యువ ఐఎఎస్ అధికారిని నియమించాం. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి మానిటర్ చేస్తున్నాం. నవంబర్ టిసిఎస్ క్యాంపస్, డిసెంబర్ కాగ్నిజెంట్ విశాఖకు వస్తున్నాయి. నిరంతర ఫాలో అప్ తోనే ఇది సాధ్యమవుతోంది.

**గూగుల్ తో కలసి ఎఐ నైపుణ్య శిక్షణ**

రాష్ట్రంలోని యువతలో ఎఐ నైపుణ్యాలను పెంచేందుకు గూగుల్ తోపాటు టిసిఎస్, కాగ్నిజెంట్ తో కలసి పనిచేయాలని ఉన్నత విద్యాశాఖను ఆదేశించాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కూడా ఇందుకోసం కృషిచేస్తుంది. ప్రాజెక్టులు తేవడంతోపాటు సమాంతరంగా స్కిల్ డెవలప్ మెంట్ కూడా చేస్తాం. ఇప్పటివరకు రాష్ట్రానికి 125 బిలియన్ డాలర్ల పెట్టుబడుల కమిట్ మెంట్స్ వచ్చాయి. కొత్త పెట్టుబడులపై దృష్టిసారిస్తున్నాం. ఈనెల 18నుంచి 25 వరకు ఆస్ట్రేలియా వెళ్తున్నాం. కొందరు రాష్ట్రానికి రాకుండా చేసేందుకు గూగుల్ వాళ్లకు కూడా మెయిల్స్ పెట్టారు. గతంలో సింగపూర్ పారిశ్రామికవేత్తలకు కూడా ఇలాగే మెయిల్స్ పెట్టారు. అన్నిరంగాల్లో ఎపిని నెం.1 చేయాలన్నదే మా లక్ష్యం. గతంలో కంప్యూటర్ అన్నం పెడుతుందా, ఎయిర్ పోర్టుతో ఉద్యోగాలు వస్తాయా అన్నారు. చంద్రబాబు గారు బిల్ గేట్స్ గారిని కన్విన్స్ చేసి హైదరాబాద్ కు తీసుకువచ్చారు. ఈసారి సెక్టార్ లో మారింది, స్కేల్ పెద్దది. విద్యుత్ సంస్కరణల అమలుతో యూనిట్ 13పైసలు తగ్గించడం ద్వారా రాష్ట్ర ప్రజలకు రూ.800 కోట్లు లబ్ధి చేకూరింది. ఇంకా విద్యుత్ చార్జీలు తగ్గుతాయి. టాలెంటెడ్ యూత్, ట్రాక్ రికార్డు గల ముఖ్యమంత్రి, చౌకధరతో రెన్యువబుల్ ఎనర్జీ మా ప్రత్యేకతలు.

**విశాఖలో 6 గిగావాట్ల డాటా సెంటర్లు మా లక్ష్యం**

ఇటీవల విశాఖపట్నంలో సిఫీ సంస్థ 500 మెగావాట్ల డాటా సెంటర్ కు భూమిపూజ చేసింది. రాబోయే రోజుల్లో విశాఖపట్నంలో 6గిగావాట్ల డాటా సెంటర్స్ ఏర్పాటుచేయాలన్నదే మా లక్ష్యం. ఇందుకోసం విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ పరిధిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం. 2014లో చంద్రబాబు గారు రెన్యువబుల్ ఎనర్జీకి పునాది వేశారు. పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయి. పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులు వచ్చాయి. గత ప్రభుత్వం విశాఖలో వెయ్యి మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టును చంపేసి యూనిట్ 18రూపాయల చొప్పున కొన్నారు. ఇప్పుడు గతంతో పోలిస్తే కేవలం 10శాతం మాత్రమే కొంటున్నాం. గత పాలకుల అసమర్థత వల్ల విద్యుత్ చార్జీలు పెరిగాయి. ట్రూ డౌన్ మా విధానం. మాది నాయుడు 4.0 టీమ్... ఫ్లెక్సిబిలిటీ ఉండటం వల్లే కలసి పనిచేస్తున్నాం. మేం భారతదేశం గర్వపడేలా పని చేస్తున్నాం. గత ప్రభుత్వం పిపిఎల రద్దు చేయడంతో ప్రజలు 9వేలకోట్ల భారం మోయాల్సి వచ్చింది. వారి చర్యలతో పలు ఆర్థిక సంస్థలు ఎపిలో పెట్టుబడులు రిస్క్ అనే పరిస్థితి కల్పించారు.


**పేద విద్యార్థులకు మేలు చేసేందుకే పిపిపి**

మెడికల్ కాలేజిలను త్వరితగతిన పూర్తిచేసి పేద విద్యార్థులకు మేలు చేసేందుకు పిపిపి విధానాన్ని తెచ్చాం. మెడికల్ కాలేజి అన్ని కట్టాలంటే ఆర్థికంగా ఇబ్బందుల వల్ల ప్రభుత్వానికి సాధ్యం కాదు. అందుకే పిపిపి విధానం తెచ్చాం. గతంలో పేద విద్యార్థులకు 42శాతం సీట్లు ఇస్తే, పిపిపి కళాశాలల్లో 50శాతం సీట్లు నిరుపేదలకు ఉచితంగా ఇవ్వాలని చెప్పాం. నాణ్యత పెంచాలి, మెరుగైన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. పిపిపి అంటే అమ్మకం కాదు. మేం ప్రభుత్వ ఆస్తులను అమ్మడం లేదు. కేవలం పెట్టుబడిదారులను అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నాం. ఈ విషయంలో వైసిపి వారికి క్లారిటీ లేదు. పిపిపిలో పనిచేస్తున్న ఎన్టీఆర్ వైద్య సేవ మంచిదైనపుడు మెడికల్ కాలేజిలు తప్పెలా అవుతాయి. వైసిపి ఆంధ్రరాష్ట్ర ఆరోగ్యానికి హానికరం. అయిదేళ్ల వైసిపి పాలనలో తీవ్రంగా నష్టపోయాం. సానుకూల దృక్పథంతో మేం ముందుకెళ్తున్నాం. వైసిపి నాయకులకు తెలిసిన పరిశ్రమలు ఉన్నా ఆహ్వానిస్తాం. మంచి కంపెనీలు ఉంటే రప్పించి ఆ క్రెడిట్ మీరే తీసుకోండి. దీనివల్ల ఆంధ్రరాష్ట్రం గెలుస్తుంది. ప్రాంతీయ విద్వేషాలు, కులాల మధ్య చిచ్చుపెడితే మాత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదు.

---

## భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి

**- తన చదువు మేధస్సు ఈ దేశానికి మరియు పేదలకు ఉపయోగపడాలని భావించిన గొప్ప ఆదర్శనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం**







**నరసరావుపేట అక్టోబర్ 15 (లక్ష్యం న్యూస్)::**

మాజీ రాష్ట్రపతి ,మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95 వ జయంతి సందర్భంగా ఈరోజు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి స్థానిక పల్నాడు రోడ్ లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా ,మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95 వ జయంతి వేడుకలను ఈరోజు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఎటువంటి రాజకీయ ,ఆర్థిక అండదండలు లేకుండా ఒక పేద కుటుంబంలో జన్మించి, ఉన్నత చదువులు చదివి కేవలం తన స్వశక్తితో ,తన మేధస్సుతో భారత రాష్ట్రపతిగా మరియు దేశం గర్వించదగ్గ క్షిపణి శాస్త్రవేత్తగా నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని, తన చదువు, మేధస్సు ఈ దేశానికి మరియు పేద ప్రజలకు ఎలా ఉపయోగపడాలి అనేది నిరంతరం ఆలోచన చేస్తూ, పేదలకు ఉపయోగపడే పలు పరికరాలను తయారు చేశారని గుండెకు వేసే స్టెంట్లు పేదలకు ఉపయోగపడేలా కేవలం 60 వేలకు అందుబాటులో తయారు చేశారని, కృత్రిమ కాళ్లు ,లైట్ వెయిట్ మెటల్స్ ను తయారు చేశారని, పాకిస్తాన్ ను యుద్ధంలో ఓడించిన అగ్ని మిస్సైల్స్ బ్రహ్మోస్ మిస్సైల్స్ ను తయారు చేసి ఈ దేశానికి పేరు తెచ్చారని, ఇటువంటి వ్యక్తి మన దేశానికి రాష్ట్రపతిగా పనిచేయటం మనకు గర్వకారణం అని, ఆయన రచనలు యువతకు ఆదర్శనీయమని,నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 19న త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కార సభ మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు

**గుంటూరు, లక్ష్యం ప్రతినిధి**

గుంటూరులో ఈనెల 19వ తేది సాయంత్రం జరగనున్న కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కార ప్రదాన సభ జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు తెలిపారు. బుధవారం బ్రాడీపేట లోని యూటీఎఫ్ కార్యాలయంలో పురస్కార సభ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025వ సంవత్సరానికి గాను కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరిపురస్కారాలను సుప్రసిద్ధ కవి, సాహితీ విమర్శకులు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, రాజకీయ, సామాజిక, ఉద్యమకారుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లుకు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సభకు ముఖ్య వక్తలుగా ప్రముఖ సాహితీ విమర్శకులు, కవి, జి.లక్ష్మీ నరసయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. అధికారి డాక్టర్ పి.వి.రమేష్, ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ లోక్ సభ పక్ష నేత, నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, టీటీడీ బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మూకిరి సుధ, విసికె పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కైలా జయసుధ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ - జాషువా - పూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షులు బి.విల్సన్ లు పాల్గొన్నారు.

## జుజ్జూరు స్కూల్ లో పెన్నులు, పరీక్ష అట్టలు పంపిణి



నందిగామ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు కొమ్మూరి శేష పుట్టినరోజు సందర్భంగా జుజ్జూరు %ఓజూప్త% స్కూల్ నందు శేషఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యం లో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాష , పూర్ణ, తరుణ్, గోపి, శ్రీను శేష ఫ్రెండ్స్ సర్కిల్ పాల్గొన్నారు...

## బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి



**కొల్లిపర అక్టోబర్ 15 (లక్ష్యం న్యూస్)**

అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేయవద్దు. అలా చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ పి కోటేశ్వరరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండల పరిధి లోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసినచో, విక్రయాలు జరిపినచో వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని, ఎస్ ఐ పి. కోటేశ్వరరావు హెచ్చరించారు.

## నాబార్డు నిధులతో జయంతి-ఎర్రుపాలెం మధ్య సీసీ మరియు బీటీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమం



వీరులపాడు మండలం జయంతి గ్రామంలో నాబార్డు నిధులతో జయంతి-ఎర్రుపాలెం మధ్య సీసీ మరియు బీటీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. మొత్తం 1.75 కోటి రూపాయలతో ఈ రోడ్ల నిర్మాణం జరగనున్నది.

## ఓటు చోరీ గద్దె దిగాలి - అవనిగడ్డలో గర్జించిన ఏపీసీసీ ఓబీసీ కాంగ్రెస్ చైర్మన్ శౌంఠి నాగరాజు

**అవనిగడ్డ అక్టోబర్ 15(లక్ష్యం న్యూస్)::**
1. అవినిగడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ అందే శ్రీరామ్మూర్తి ఆధ్వర్యం లో సంతకాలు సేకరణ కార్యక్రమం
ఈరోజు అవనిగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంది శ్రీరామ్ మూర్తి గారి ఆహ్వానం మేరకు "ఓటు చోరీ %-% గద్దీ చాడ్ సంతకాలు సేకరణ" కార్యక్రమంలో పాల్గొన్న ఏపీసీసీ ఓబీసీ కాంగ్రెస్ చైర్మన్ శౌంఠి నాగరాజు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ గారి పిలుపు మేరకు షర్మిల గారి నాయకత్వంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న "ఓటు చోర్" కార్యక్రమం ప్రజల్లో విప్లవాత్మక చైతన్యం తీసుకువస్తుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే ఈరోజు అవనిగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి సెంటర్లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీగా ఓటు చోర్ గడ్డి చోడ్ నినాదంతో వెళ్లి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.రాహుల్ గాంధీ గారి పిలుపు ప్రకారం ఎ ప్రజల ఓట్లు దొంగిలించి గద్దెనెక్కిన నరేంద్ర మోడీ ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన, వాడ వాడా ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి సంతకాలు చేసి ప్రజాస్వామ్యానికి మద్దతు ఇస్తున్నారని తెలిపారు.ఇకపోతే, ఇటీవల బిజెపి ప్రభుత్వం "జీఎస్టీ తగ్గింపులు %-% సూపర్ సిక్స్, సూపర్ హిట్" అంటూ చేస్తున్న ప్రచారాలు ప్రజల మోసానికి మరో రూపం అని శౌంఠి నాగరాజు విమర్శించారు. జీఎస్టీ తీసుకువచ్చినది కూడా బిజెపి ప్రభుత్వం %-% తగ్గిస్తున్నదీ బిజెపి ప్రభుత్వం %-% అంటే ప్రజలతో చతురంగా ఆటలు ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ఈ మోసాన్ని గమనిస్తున్నారని, నరేంద్ర మోడీ మరియు కూటమి లాంటి బిజెపి మిత్రపక్షాలు కూడా ఇక తప్పించుకోలేవని హెచ్చరించారు.అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గంలోని తురకపాలెం గ్రామంలో కేంద్ర సహాయ మంత్రివర్యులు పెమ్మసాని గారు, ఎస్సీ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోల అరుణ్ బాబు ఆధ్వర్యంలో పేదలకు ఎక్స్టెన్షన్ చెక్కులు అందజేసే కార్యక్రమం నిర్వహించగా, ఆ సందర్భంలో కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే బోర్ల రామాంజనేయులు చేసిన వ్యాఖ్యలు తీవ్రమైన అవమానకరమైనవని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కించపరిచే విధంగా ఆయన చేసిన ప్రవర్తన రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని అవమానించే దిశగా ఉందని శౌంఠి నాగరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిపై వెంటనే చంద్రబాబు నాయుడు స్పందించి ఆ ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలని, అరుణ్ బాబు కి క్షమాపణ చెప్పాలి అని లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలతో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా ఉద్యమ బాట





పట్టాల్సిన పరిస్థితి రాబోతుందని హెచ్చరించారు. ప్రజల గౌరవం, హక్కులు, రాజ్యాంగ విలువల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

### జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు గోలా అరుణ్ బాబుకి

## కూటమి ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తక్షణమే క్షమాపణ చెప్పాలి

**ప్రత్తిపాడు అక్టోబర్ 15(లక్ష్యం న్యూస్)::**
ప్రత్తిపాడు నియోజకవర్గంలోని తురకపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రివర్యులు పెమ్మసాని , ఎస్సీ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోల అరుణ్ బాబు ఆధ్వర్యంలో పేదలకు ఎక్స్టెన్షన్ చెక్కులు పంపిణీ చేశారు. ఆ సందర్భంలో కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు చేసిన వ్యాఖ్యలు అత్యంత అవమానకరమైనవి, అసహనానికి గురిచేసేవి అని బిసి సంఘం అధ్యక్షులు శౌంఠి నాగరాజు తీవ్రంగా ఖండించారు."డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అవమానించే విధంగా ప్రవర్తించడం కేవలం వ్యక్తిగత అవమానం కాదు ఎ అది ప్రజాస్వామ్య వ్యవస్థపైనే దాడి!" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంఎల్ఏ బూర్ల



రామాంజనేయులు చేసిన ఈ వ్యాఖ్యలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల గౌరవాన్ని తుంగలో తొక్కినట్లేనని, ఇది సామాజిక న్యాయం, సమానత్వం అనే విలువలమీద తీవ్రమైన దాడి అని ఆయన పేర్కొన్నారు."చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి ఆ ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలి, అలాగే ఎస్సీ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోల అరుణ్ బాబు కి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలతో కూడా ఉద్యమ బాట పడుతుంది!" అని గట్టిగా హెచ్చరించారు.అంతేకాకుండా, శౌంఠి నాగరాజు చివరగా మాట్లాడుతూ "ప్రజల గౌరవం, హక్కులు, రాజ్యాంగ విలువలు ఎ ఇవే మా బీసీ సంఘం కి ప్రాణం. ఎవరైనా అవి దెబ్బతీస్తే, మేము వెనకడుగు వేయం. మేము ప్రజల పక్షాన, అంబేద్కర్ విలువల పక్షాన నిలబడతాం!" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

### భారతరత్న డా:ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

## ఘనంగా నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం

**మంగళగిరి అక్టోబర్ 15 (లక్ష్యం న్యూస్ )::**
భారతీయ శాస్త్రవేత్త మరియు రాజకీయ నాయకునిగా క్షిపణి మరియు అణువాయుధ కార్యక్రమాల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం"మిస్సైల్ మ్యాన్"గా,ప్రజల దేశాధ్యక్షునిగా గొప్ప ఖ్యాతి గడించారని, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్ కొనియాడారు. అక్టోబర్ 15,అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా, ఈరోజు స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో పలువురు బీసీ నాయకులు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుకుంటూ,ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పారేపల్లి మీడియాతో మాట్లాడుతూ,అబ్దుల్ కలాం తమిళనాడులోని రామేశ్వరం లో మధ్యతరగతి ముస్లిం కుటుంబంలో జన్మించారన్నారు.వారు మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ లో డిగ్రీ పొంది,1978 లో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్(డి ఆర్ డి ఓ) లోను, ఆపై" ఇస్రో "లో ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పని చేశారన్నారు.1982 లో తిరిగి డిఆర్డిఓ లో చేరి,"అగ్ని"వంటి బాలిస్టిక్ క్షిపణి తో పాటు," పృధ్వి" వంటి వ్యూహాత్మక విజయవంతమైన అనేక క్షిపణులను ఉత్పత్తి చేయడంతో "మిస్సైల్ మ్యాన్ "గా వారు పేరు తెచ్చుకున్నారన్నారు.1992 నుండి1999 వరకు కలాం భారత రక్షణ మంత్రికి శాస్త్రీయ సలహాదారుగా క్యాబినెట్ హెూదాతో పని చేశారన్నారు. రాజస్థాన్ లోని పురోక్రాన్ అన్వాయుధ పరీక్షలు నిర్వహించడంలో కలాం ముఖ్య సమన్వయకర్తగా ఉండి భారత అన్వాయుధ శక్తిని పటిష్టం చేశారన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన సమాజం గా మార్చడానికి రూపొందించిన టెక్నాలజీ విజన్ 2020, ఒక రోడ్డు మ్యాప్ గా వారు అభివర్ణించారు. 2002 లో ఎన్ డి ఏ అభ్యర్థిగా మాజీ విప్లవ నాయకురాలు లక్ష్మీ సేహగల్ ను ఓడించి,11వ భారత రాష్ట్రపతిగా ఎన్నికై, దేశాభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డారన్నారు. ఆపై పౌర జీవితానికి తిరిగి వచ్చిన తరువాత,సైన్స్ అండ్ టెక్నాలజీల ద్వారానే భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే తపనతో,అనేక విశ్వవిద్యాలయాలలో విజిటింగ్ ప్రొఫెసర్ గా పని చేస్తూ,ఆ క్రమం లోనే షిల్లాంగ్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో ఉపన్యాసమిస్తూనే కుప్పకూలిపోయి, గుండెపోటుతో మరణించడం దేశ ప్రజల్ని దిగ్భ్రాంతికి గురిచేసి,శోకసంద్రంలో ముంచేసిందన్నారు. ఆ మహనీయుని పద్మభూషణ్, పద్మ విభూషణ్,భారతరత్న వంటి




పురస్కారాలతో భారత ప్రభుత్వం సన్మానించుకుందన్నారు. భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం కలలుగన్న భారతాన్ని నిర్మించేందుకు,దేశంలోని అన్ని వ్యవస్థలు,ప్రజలందరితో పాటు ముఖ్యంగా యువత,వారి ఆశయాల సాధనకు సమిష్టిగా కృషి చేసేందుకు ప్రతిన బూనాలని మహేష్ విజ్ఞప్తి చేశారు. ఇంకా కలాం జయంతి వేడుకలలో మంగళగిరి నియోజక వర్గ ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు ధనుంజయ్,యువజన అధ్యక్షులు ఆలా శివాజీ, రామారావు నాగేశ్వరరావు శివ వెంకన్న పలువురు బీసీ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

### లీడ్ క్యాప్ ను

## బలోపేతం చేస్తాం



**గుంటూరు అక్టోబర్ 15 లక్ష్యం ప్రతినిధి**
నిర్వీర్యమైన లీడ్ క్యాప్ ను బలోపేతం చేసి చర్మకారులకు ఉపకరించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు మాజీ మంత్రి మాణిక్య వరప్రసాద్ ప్రకటించారు. బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్,లీడ్ క్యాప్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాణిక్యాలరావు తో కలిసి ఒక కమిటీని నియమిస్తున్నట్లు వెల్లడించారు కమిటీ ద్వారా లేట్ క్యాప్కు నిధులు విధులు కేటాయిస్తారు అన్నారు. అలాగే లీడ్ క్యాప్ ఆధ్వర్యంలోని 5 వేల కోట్ల రూపాయల విలువైన లెదర్ పార్క్ కాంప్లెక్స్లు స్థలాలను కాకుండా, ఇతరుల ఆధీనంలోకి వెళ్లకుండా ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. లెదర్ పార్కులను ఏర్పాటు చేసి నైపుణ్య అభివృద్ధి శిక్షణ ద్వారా,చర్మకార యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అరండల పేటలోని హెూటల్ లో జరిగిన లేట్ క్యాప్ పర్యరక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిరక్షణ కమిటీ అధ్యక్షులు దైవ వరప్రసాద్, విజయ శేఖర్, కిషోర్ తదితరులతో కలిసి మాణిక్య వరప్రసాద్ మాట్లాడారు.చర్మకారుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి చర్మకారుల సర్వతోముఖ అభివృద్ధికి పాటుపడుతామని మాణిక్య వరప్రసాద్ వివరించారు.

## సైనిక్ పోలీసు లాంఛనాలతో

### మేజర్ భరద్వాజ్ కు అంతిమ వీడ్కోలు



**గుంటూరు అక్టోబర్ 15 లక్ష్యం ప్రతినిధి**
రాజస్థాన్లో వీరమరణం పొందిన సంగడిగుంటకు చెందిన మేజర్ తేజ్ భరద్వాజ్ భౌతికకాయం నగరానికి తీసుకువచ్చారు.సైనిక లాంఛనాల మధ్య సంగడిగుంటలో నీ ఆయన నివాసం నుండి అంతిమ యాత్రను ప్రారంభించారు. యుద్ధ విన్యాసాల్లోఉండగా ఆయన ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరమైనది. సంగడిగుంటకు నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. భౌతిక గాయాన్ని పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, సైనిక అధికారులు, జిల్లా కలెక్టర్,ఎస్పీ, నగర్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు సందర్శించి భౌతిక కాయానికి పూలమాలలతో నివాళులర్పించారు అనంతరం సైనిక పోలీసు లాంఛనాల మధ్య గాల్లోకి కాల్పులు జరిపి అంతిక్రియలు సాగించారు. పోలీసుల గౌరవ వందనం మధ్య జరిగిన ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. తేజ్ భరద్వాజ్ త్యాగం విరోచితమని కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. భారత దేశ పరిరక్షణ కోసం ఆయన ప్రాణాలను బలి త్యాగం చేశారని అన్నారు. ఆయన త్యాగం వృధా కాబోదని అన్నారు. దేశ ప్రజలకు భరద్వాజ్ స్ఫూర్తి ప్రదాయికగా నిలుస్తారని కలెక్టర్ అన్సారి య, ఎస్పీ జిందాల్,ఎమ్మెల్యేలు మాధవి, నసీర్ తదితరులు పేర్కొన్నారు.

## ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చెవిటికల్లు వాసిని ఘనంగా సన్మానించిన విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ద్వారా మహారాష్ట్ర అహల్యా నగర్ లో నిర్వహించిన సీనియర్ నేషనల్ ఆర్బిటర్ సెమినార్ ఎగ్జామ్ నేషనల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుజ్జర్లపూడి చెన్నకేశవులు ని నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఘనంగా సన్మానించారు. నందిగామ నియోజకవర్గ పరిధిలో ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ నుండి సీనియర్ నేషనల్ ఆర్బిటర్ అవార్డు సాధించినందుకు తనకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆమె తెలియజేశారు, దీని ద్వారా గ్రామస్థాయి నుండి పిల్లలను చెస్ ఛాంపియన్లుగా తయారు చేయుటకు ఉపయోగపడుతుందని ఆమె సూచించారు, భవిష్యత్తులో ఎంతోమందిని చెస్ ఛాంపియన్లు గా తీర్చిదిద్దాలని ఆమె ప్రశంసించారు.

## జొన్నలగడ్డలో మన్నెం కళావతి అభినందన సభ



నందిగామ మండలం జొన్నలగడ్డ గ్రామం వీ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం నాడు విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్‌గా ఇటీవల ఎంపికైన మన్నెం కళావతి కి ఘనమైన అభినందన సభ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరియు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)మన్నే కళావతి ని ఘనంగా సత్కరించి, సన్మానించారు

## విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రాక రాష్ట్ర ప్రగతికి బాట



**గుంటూరు అక్టోబర్ 15 లక్ష్యం ప్రతినిధి**
రాష్ట్రానికి గూగుల్ డేటా సెంటర్ రావడం చారిత్రాత్మకమని రాష్ట్ర వడ్డెర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు ప్రకటించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషితో విశాఖకు ఈ డేటా సెంటర్ రావడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు.సుమారు 85 వేల కోట్ల రూపాయల వ్యయంతో 1,80,000 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించి,ప్రపంచంలోనే ప్రసిద్ధ కేంద్రంగా విశాఖను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడం వలన రాష్ట్రం ప్రగతి పదంలో పయనిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ కృషితో ఈ డేటా సెంటర్ రాష్ట్రానికి దక్కిందని ఆయన గుర్తు చేశారు,హైదరాబాద్ హైటెక్ సిటీ కంటే నాలుగు రెట్లు మిన్నగా ఈ డేటా సెంటర్ రూపొందిబోతున్నట్లు ఆయన వెల్లడించారు, అత్యధిక హైటెక్ హబ్గా గా తీర్చిదిద్దీనచరిత్ర సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. డేటా సెంటర్ రాకతో రాష్ట్ర ప్రజల సర్వతో అభివృద్ధి సాధ్యమవుతుందని మల్లె ఈశ్వరరావు వివరించారు. బుధవారం హెచ్ బి కార్యాలయంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్పొరేషన్ డైరెక్టర్లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

## ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకతకు ప్రాధాన్యం

### నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ



ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా కొనుగోలు చేపట్టాలని ఆర్డీవో కె. బాలకృష్ణ సూచించారు.ఆర్డీవో మాట్లాడుతూ రైతుల నుండి ధాన్యం కొనుగోలు సాఫీగా, పారదర్శకంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రైతులకు తేమ శాతంపై అవగాహన కల్పించాలని, తెలిపియున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలు, గన్నీ బ్యాగులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి ధాన్యం రవాణా వాహనానికి జియో ట్యాగింగ్ చేయడం తప్పనిసరి అని, రవాణా సమయంలో ట్రక్ షీట్లను సక్రమంగా రూపొందించాలని సూచించారు.అలాగే రైతు సేవా కేంద్రాలు (%=ాఖం%) వద్ద రైతులకు అవసరమైన సమాచారం, మార్గదర్శకాలు అందజేయాలని తెలిపారు. ధాన్యం అన్లోడింగ్ లో జాప్యం జరగకుండా, మిల్లర్లతో సమన్వయం కలిగి, ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతుల ప్రయోజనాలను కాపాడడమే లక్ష్యంగా ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని కచ్చితంగా పర్యవేక్షించాలని, ప్రతి దశలో పారదర్శకతను పాటించాలని ఆర్డీవో తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్లు (జగ్గయ్యపేట, నందిగామ), ఎంఏఓలు, సివిల్ సప్లైస్ డీటీలు, కస్టోడియన్ అధికారులు, %ూూజూ% సిబ్బంది, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దివ్యాంగులకు కృత్రిమ చేతులు పంపిణీ...

**మంగళగిరి అక్టోబర్ 15 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి వీటిజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కాలేజీలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళకరము అనే పేరుతో ఈనెల 14 నుండి 17 వరకు జరుగుతున్న నాలుగో విడత దివ్యాంగులకు కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన బుధవారం 32 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు ప్రగడ రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రోటరీ ఇంటర్నేషనల్ 3150 ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జాస్తి రంగారావు హాజరై దివ్యాంగులకు కృత్రిమ చేతులను పంపిణీ చేశారు. అనంతరం రంగారావు మాట్లాడారు. దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు పంపిణీ చేయాలని






రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి సంకల్పం ఎంతో అభినందనీయమన్నారు. దివ్యాంగులు వారి జీవితంలో ఎదుర్కొంటున్న చేదు అనుభవాలను వెల్లడిస్తుంటే మనసు చలించిపోతుందన్నారు. దివ్యాంగులకు కృత్రిమ చేతులు అమర్చిన తర్వాత వారి కళ్ళల్లో ఆనందం చూస్తే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఇంటర్నేషనల్ 3150 డిస్ట్రిక్ట్ చైర్, ఆర్టిఫిషియల్ లింబ్స్ డీ సాంబశివరావు, అవార్డు కమిటీ చైర్మన్ డాక్టర్ పీ విష్ణు బాబు, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, ట్రెజరర్ కేవీఎస్ ప్రకాశరావు, ప్రాజెక్టు చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాసరావు, రోటరీ ప్రతినిధులు రేవంత్ కుమార్, అందే మురళీ మోహనరావు, వడ్లమూడి శ్రీనివాసరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, చనుమోలు గోపాల్, కాపరౌతు సుందరయ్య, అవ్వారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలు దేశప్రజలకు తెలిసేలా చేయడమే ప్రధాని పర్యటన లక్ష్యం : ప్రత్తిపాటి

- మోదీ రాకతోరాయలసీమకుప్రయోజనం : ప్రత్తిపాటి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక కార్యక్రమం..
సీమ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి దోహదం చేస్తుంది : ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట అక్టోబర్ 15 లక్ష్యం న్యూస్**
జీఎస్టీ శ్లాబుల తగ్గింపు చరిత్రాత్మక నిర్ణయమని, ఇంత మంచి సంస్కరణ యొక్క ఫలితాలు ప్రజలు అందరూ పొందాలన్న సదాశయంతోనే ప్రధాని మోదీ పర్యటనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కర్నూలులో జరిగే ప్రధాని నరేంద్రమోదీ పర్యటన ఏర్పాట్లలో భాగంగా ప్రత్తిపాటి బుధవారం స్థానికంగా ఏర్పాటుచేస్తున్న బహిరంగ సభను కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. సభా నిర్వహణ.. భద్రతా ఏర్పాట్లు.. ప్రజలకు కల్పించాల్సిన వసతులు.. పార్కింగ్ నిర్వహణపై ప్రత్తిపాటి, నేతలు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు.ప్రధాని మోదీ సభ రాయలసీమ ప్రాంతంలో కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు బీజం వేస్తుంది..సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ కార్యక్రమం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాహితం కోసం చేపట్టిందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకే కూటమిప్రభుత్వం స్వయంగా ప్రధానమంత్రి పర్యటనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలు ప్రభుత్వాలు అందిస్తున్న ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దేశంలోని 141 కోట్ల మంది ప్రజలకు జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు తెలిసేలా చేయడమే ప్రధాని మోదీ పర్యటన ప్రధాన లక్ష్యమని ప్రత్తిపాటి చెప్పారు. రాయలసీమలో జరిగే ప్రధాని సభ నూతన చరిత్రకు నాంది పలుకుతుందని, సీమ ప్రజలకు మేలుచేసేలా ఈ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందన్నారు. మోదీ ప్రారంభించే వేలకోట్ల ప్రాజెక్టులు.. చేసే శంఖుస్థాపనలు రాష్ట్ర ప్రగతి అధ్యాయంలో కొత్త ఆవిష్కరణలకు కేంద్రాలుగా నిలుస్తాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్యార్థి వసతి గృహల్లో సమస్యలు పరిష్కరించాలి

**గుంటూరు అక్టోబర్ 15 లక్ష్యం ప్రతినిధి**



గుంటూరు జిల్లాలోని ప్రభుత్వఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టల్స్‌విద్యార్థి వసతి గృహాలలోని సమస్యలు పరిష్కరించాలని సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ కోరారు. బ్రాడిపేటలోని సిపియం జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో పార్టీ నేత భావన్నారాయణ ఎస్ఎఫ్ఐ నేత కిరణ్ తదితరులతో కలిసి వై.నేతాజీ మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమం కోసం ఏర్పాటు చేయబడిన ఈ హాస్టల్స్‌లో సమస్యలు తిష్టవేసి వున్నాయన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా పరిస్థితి ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజధాని ప్రాంతంలో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పదేపదే ప్రకటిస్తున్నదని, మంగళగిరి కార్పొరేషన్ పరిధిలో కొంత భాగం రాజధాని ప్రాంతంలో వున్నదని, మంగళగిరి నియోజకవర్గానికి రాష్ట్ర మంత్రి వర్గంలో కీలకపాత్ర పోషిస్తున్న లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. అటువంటి మంగళగిరి నడిబొడ్డున నేషనల్ హైవే ప్రక్కన వున్న ఎస్.సి బాలుర హాస్టల్‌లో బాత్‌రూమ్‌లు, లెట్రిన్‌ల పరిస్థితి అత్యంత ఘోరంగా వుందన్నారు. ఈ హాస్టల్లతోపాటు జిల్లాలోని అన్ని హాస్టల్లో పరిస్థితులు మెరుగుపరచాలని ఉపేక్షిస్తే ఉద్యమిస్తామని నేతాజీ హెచ్చరించారు.


# జన విజ్ఞాన వేదిక,గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం



**చిలకలూరిపేట అక్టోబర్ 15 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో బుదవారం జనవిజ్ఞాన వేదిక మరియు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్ర పతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం జరిగింది. చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షులు తేళ్ళ సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలు వివరించారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్సీ కే.యస్. లక్ష్మణ రావు రాసిన యన్ యం యం ఎస్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జె వి వి అధ్యక్షులు ధూళిపాళ వెంకట్రావు, కార్యదర్శి బొంత అజయ్ బాబు, డా. పి వి సుబ్బారావు, లాలూ దాదా సాహెబ్ సేవా సమితి అధ్యక్షులు సిద్ధాంతి కరిముల్లా డా.దార్ల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జిలాని ఆధ్వర్యంలో ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుక





**నరసరావుపేట అక్టోబర్ 15 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోనీ గాలిబ్ ఉర్దూ పాఠశాల నందు బీజేపీ పార్టీ పల్నాడు జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు అమ్మ జిలానీ ఆధ్వర్యంలోఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి ఆయా పోటీలలో గెలిచిన బాల బాలికలకు బహుమతులుగా పుస్తకాలు, పెన్నులు పంపిణీ అందజేశారు. అనంతరం బిస్కెట్లు,చాక్లెట్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు వల్లేపు కృపారావు,గుడిపల్లి కృష్ణమోహన్, కామినేని హనుమంతరావు, జే.ఆదిత్య, జి.ఫణి భూషణ్, మైనార్టీ మోర్చా నాయకులు షేక్ ఖాసీం పీర్,షేక్ దరియా మరియు స్కూల్ ప్రిన్సిపల్ షేక్ షాహినా,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రాకర్స్ వ్యాపారులు నిబంధనలు పాటించాలి

**తెనాలి అక్టోబర్15(లక్ష్యంన్యూస్)**
దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తెనాలి డివిజన్ వ్యాప్తంగా లైసెన్స్ ఉన్న క్రాకర్స్ వ్యాపారులు, కొత్తగా స్టాల్స్ పెట్టి అమ్మే వ్యాపారులు దరఖాస్తులు చేసుకోవటంతో పాటు నియమ నిబంధనలు తప్పక పాటించాలని ఇన్చార్జి సబ్ కలెక్టర్ ఏ లక్ష్మీ కుమారి తెలిపారు.బుధవారం స్థానికసబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి రెవెన్యూ, పోలీస్, ఫైర్, జీఎస్టి ఇతర అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఇన్చార్జి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకునేలా చూడాలని అన్నారు. క్రాకర్స్ విక్రయించే వ్యాపారులు కొత్తగా స్టాల్స్ పెట్టుకుని అమ్మే వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం నిబంధనలు పాటించేలా ఏ శాఖకు ఆ శాఖకు సంబంధించి అధికారులు చర్యలు తీసుకోవాలని,ఎక్కడా ఎలాంటి ఫైర్ ఆక్సిడెంట్లు జరగకూడదని అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ స్థాయి మండల తహసిల్దార్లు, పోలీసు శాఖ అధికారులు, ఫైర్ స్టేషన్ అధికారులు, జీఎస్టి అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గూగుల్ భారీ ఏఐ హబ్..

## డేటాసెంటర్ రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చనున్నాయి. : ప్రత్తిపాటి

**-కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో విశాఖకు రూ.6.50 లక్షల కోట్ల పెట్టుబడులు : ప్రత్తిపాటి.**



**చిలకలూరిపేట అక్టోబర్ 15 లక్ష్యం న్యూస్**
గూగుల్ కమ్స్ టు ఏపీ... దిస్ క్రెడిట్ గోస్ టూ విజనరీ లీడర్ సీబీఎన్. యంగ్ డైనమిక్ లీడర్ నారా లోకేశ్. ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వసనీయత, పట్టుదల ఫలితం ఎలా ఉంటుందో మరోసారి నిరూపితమైంది. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ విప్లవానికి నాంది పలికిన మైక్రోసాఫ్ట్ ను నాడు రాష్ట్రానికి తీసుకురావడంలో బాబు చేసిన కృషి అందరికీ తెలిసిందే. దానికి కొనసాగింపుగా .. తన అభివృద్ధి ఆలోచనల ప్రవాహంలో భాగంగా ప్రపంచ ప్రతిష్టాత్మక సంస్థ గూగుల్ .. నవ్యాంధ్రలో కాలుమోపనుంది. ఏపీ ప్రభుత్వం తాజాగా గూగుల్ తో చేసుకున్న ఒప్పందం దేశ సాంకేతిక రంగంలో నూతన విప్లవానికి నాంది పలకనుంది. గూగుల్ సంస్థ విశాఖపట్నంలో ఏర్పాటు చేయబోయే ఏఐ హబ్, డేటా సెంటర్ లు రాష్ట్ర ప్రగతి ప్రస్థానానికి కేంద్ర బిందువులు కానున్నాయి. జాతీయ, అంతర్జాతీయ సంస్థల ఆకర్షణలో కీలకంగా నిలవనున్నాయి. వివిధ ప్రతిష్టాత్మక సంస్థల రాకకు మార్గం సుగమం కావడం.. రాష్ట్ర యువత భవితకు గొప్ప వరమనే చెప్పాలి. గూగుల్ సంస్థ సాగరతీరాన ఏర్పాటు చేయబోయే 1 గిగావాట్ ఏఐ హబ్ ప్రపంచంలో ఇదివరకు ఎక్కడా లేనిది.. దేశంలో మొదటిది. దీనిలో భాగంగా విశాఖలో రాబోయే ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి (సుమారు 1.32 లక్షల కోట్లు) పెట్టనున్నట్టు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ ప్రకటించడం గమనార్హం. గూగుల్ ఒప్పందం పాలకుల ప్రధాన ధ్యేయమైన విజన్ -2047 లక్ష్యసాధనకు ఎంతగానో దోహదపడనుంది. కూటమి ప్రభుత్వంలో విశాఖ పేరు విశ్వవ్యాప్తంగా మారుమోగుతోంది.చంద్రబాబు చరిష్మాతో సాగర నగరానికి భారీస్థాయిలో పెట్టుబడులు తరలివస్తున్నాయి. పారిశ్రామిక అంశాల ప్రస్తావన వచ్చిన ప్రతిసారీ విశాఖ నగరం పేరు అంతర్జాతీయంగా పదేపదే వినిపిస్తోంది. తాజా గూగుల్ ఒప్పందంతో ఆ నగరం విశ్వనగరంగా ఖ్యాతి పొందనుంది. దిగ్గజ ఐటీ కంపెనీలు నగరం నుంచి కార్యకలాపాలు సాగించడానికి ఇప్పటికే క్యూ కడుతున్నాయి. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోయే ఏఐ హబ్, డేటా స్టోరేజ్ సెంటర్ లు ప్రపంచ సాంకేతిక రంగానికే ప్రగతి కేంద్రాలుగా నిలవనున్నాయి. గూగుల్ రైడెన్ రూ.1,33,200 కోట్ల పెట్టుబడికి సిద్ధమైంది. ఆర్సెలార్ మిత్తల్ సంస్థ, విశాఖలో 1.35 లక్షల కోట్లతో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో పాటు క్యాప్టివ్ పోర్టులను అభివృద్ధి చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్టీపీసీ రూ.1.80 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేయనుంది. వాటితో పాటు.. టీసీఎస్ ,1370 కోట్ల పెట్టుబడితో 12,000 మందికి ఉపాధి కల్పించడానికి సిద్ధమైంది. ఇంకా అదానీ, సిఫి, కాగ్నిజెంట్, యాక్సెంచర్, ఏ.ఎన్.ఎస్.ఆర్. సత్య డెవలపర్స్, ఫీనమ్ పీపుల్, ఉర్సా వంటి దిగ్గజ కంపెనీల విశాఖలో అడుగిడటానికి సిద్ధమయ్యాయి. వైకాపా ప్రభుత్వంలో భూ కబ్జాలు.. సెటిల్ మెంట్లు.. చోరీలు.దందాల..అసాంఘిక కార్యకలాపాలతో నిత్యం వార్తల్లో నిలిచిన విశాఖనగరం, కూటమి ప్రభుత్వంలో జాతీయ, అంతర్జాతీయ సంస్థల రాకకు సంబంధించిన వార్తలు.. కార్యక్రమాలతో నిత్యం ప్రపంచస్థాయిలో కొనియాడబడుతూ..పరిశ్రమల ఆకర్షణ కేంద్రంగా నిలుస్తోంది. మొత్తంగా విశాఖ..దాని చుట్టుపక్కలే వివిధ పరిశ్రమలు, ప్రధాన సంస్థల అంగీకారంతో ఇప్పటికే రూ.6.50 లక్షల కోట్ల పెట్టుబడులు, రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం నిజంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్.. కూటమిప్రభుత్వ ఘనతే." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కారంపూడి శ్రీచక్ర సిమెంట్స్ కు బెస్ట్ క్వాలిటీ అవార్డు

**- వరల్డ్ స్టాండర్స్ డే సందర్భంగా భారతీయ ప్రామాణికల సంస్థ ద్వారా సర్టిఫికెట్ స్వీకరించిన శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్య ప్రతినిధులు**

**కారంపూడి అక్టోబర్ 15(లక్ష్యం న్యూస్)**
పల్నాడు జిల్లా కారంపూడి శివారులోని శ్రీ చక్ర సిమెంట్స్ కు బెస్ట్ క్వాలిటీ అవార్డు దక్కింది. గత నలభై సంవత్సరాలుగా సిమెంట్స్ రంగంలో దేనిలోను రాజీ పడకుండా వినియోగదారులకు నాణ్యత కలిగిన సిమెంట్ ను అందిస్తూ ఎంతో పేరు ప్రాఖ్యతలు శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం దక్కించుకుందని ఈ నేపథ్యంలో వరల్డ్ స్టాండర్డ్స్ డే సందర్భంగా భారతీయ ప్రామాణిక సంస్థ ద్వారా బెస్ట్ క్వాలిటీ అవార్డు శ్రీచక్ర సిమెంట్స్ కు దక్కింది. ఈ తరహా అవార్డు శ్రీచక్ర సిమెంట్స్ కు దక్కటం మూడవసారి. ఈ సందర్భంగా శ్రీచక్ర ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ ఎన్నో సంవత్సరాలు గా అందరిస్తూ వస్తున్నా కాస్టమర్లకు, వినియోగదారులకు, పంపిణిదారులకు, మార్కెటింగ్ సభ్యులకు తాము ఎప్పుడు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. శ్రీచక్ర సిమెంట్స్ ఇంత క్వాలిటీ అందిస్తున్నమంటే దానివేనుక యాజమాన్య నిరంతర శ్రమ, ఉద్యోగస్తులు కఠోర శ్రమ, ముఖ్యంగా మార్కెటింగ్ కృషి నేపథ్యంలోనే ఈ అవార్డు దక్కినట్లు అయన తెలిపారు. రానున్న రోజులలో మరింత మంచి క్వాలిటీ నాణ్యత అందించడంలో రాజీ పాడబొమని ప్రతిఒక్క కస్టమర్లకు, వినియోగదారులకు, పంపిణిదారులకు తాము జవాబుదారిగా ఉంటామని శ్రీచక్ర సిమెంట్స్ ఎప్పటికి నాణ్యత విషయంలో రాజీపడదని ఎన్నో సంవత్సరాల నుండి మమ్మల్ని అదరిస్తున్న ప్రజలకు, వినియోగదారులకు, మార్కెటింగ్ వారికీ ఈ సందర్భంగా శ్రీచక్ర సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నరసరావుపేటలో రోడ్డప్రమాదంలో కారంపూడి యువకుడు మృతి మరొకరి పరిస్థితి విషమం

**- మృతిచెందిన వ్యక్తి కారంపూడికి చెందిన గణేష్,**
**గాయాలపాలైన వ్యక్తి హనుమంతచారిగా గుర్తింపు**
**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



కారంపూడి అక్టోబర్ 15( లక్ష్యం న్యూస్)

నరసరావుపేట%-%గుంటూరు రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్ పై వెళ్తున్న బసంతి గణేష్, (26), రాగి హనుమంత చారి (31) సంవత్సరాలు అనే ఇద్దరు యువకులు టర్నింగ్ వద్ద లారీని ఢీకొనడంతో బైక్ లారీ వెనుక టైర్ల మధ్య ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో బసంతి.గణేష్ అక్కడికక్కడే మృతి చెందగా, రాగి. హనుమంత చారి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతులు, గాయపడినవారు ఇద్దరూ కారంపూడి గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. అనంతరం రెండవ పట్టణ సీఐ హైమారావ్ పర్యవేక్షణలో లారీలో ఇరుక్కున్న ద్విచక్ర వాహనాన్ని బయటకు తీశారు.

# దశాబ్దాల నుంచి దర్గా అభివృద్ధి శూన్యం

- రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షులు షేక్ ఖాజావలి

**పెదకాకాని, అక్టోబర్ 15. లక్ష్యం న్యూస్**
మండల కేంద్రమైన పెదకాకాని గ్రామం లోని హజరత్ సయ్యద్ బాజీ షాహిద్ దర్గా దశాబ్దాల నుంచి అభివృద్ధి జరగట్లేదని, దర్గాలో అక్రమాలు జరుగుతున్నాయని. బుధవారం ఉదయం విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు షేక్ ఖాజావలి మాట్లాడుతూ పెదకాకాని దర్గాకి హిందువులు ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో హజరత్ సయ్యద్ బాజీ బాబాకి పూజలు నిర్వహిస్తారని, ఈ దర్గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దర్గాకు వచ్చే భక్తుల కోసం బాబా భక్తులు ఒకరు భక్తుల అవసరాల నిమిత్తం దర్గా ఆవరణంలో షెడ్డును నిర్మించడం జరిగిందని తెలిపారు. భక్తుల వసతి కోసం ఏర్పాటు చేసిన షెడ్డుని ఒక వ్యక్తి ఆక్రమించి అందులో సగభాగంలో టెంట్ హౌస్ ను నిర్వహించటం జరుగుతుందని, దీనివల్ల వర్షాకాలంలో భక్తులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మూడు నెలలకు ఒకసారి దర్గాలో హుండీలు తెరుస్తున్నారని కానీ ప్రతిసారి హుండీ లెక్కల్లో పెద్ద ఎత్తున అక్రమాలు, మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు. హుండీలు కౌంటింగ్ చేసే వ్యక్తులు తో దర్గా ఈవో, హెడ్ ఆఫీస్ నుండి వచ్చిన టీం సభ్యులతో కుమ్మక్కై హుండీలోని నోట్లో దొంగిలిస్తున్నారని అంతేకాకుండా ఉండి ద్వారా వచ్చిన నాణ్యాలు మొత్తాన్ని ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ మొత్తానికి ఇస్తున్నారని తెలిపారు. దీనివల్ల వక్ బోర్డ్ ఆదాయానికి పెద్ద నష్టం జరుగుతుందని అన్నారు. అందువల్ల కౌంటింగ్ సమయంలో స్థానిక వ్యక్తులను, స్థానిక వీడియో గ్రాఫర్లను నియమించరాదని అన్నారు. తక్షణమే షెడ్యూల్లో నుంచి టెంట్ హౌస్ ని వేరే చోటికి మార్చాలని ఎన్నిసార్లు దర్గా ఈవో కి ఫిర్యాదు చేసిన అతను ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని అన్నారు. రాత్రి సమయాల్లో దర్గ పరిసరాల్లో అన్యవ్యక్తులు మద్యం సేవిస్తున్నారని. ఈ దర్గాలో జరుగుతున్న ఈ అక్రమాలపై వక్ బోర్డు పై అధికారులకు ఫిర్యాదు చేశామని వారు చర్యలు తీసుకోకపోతే ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో న్యాయపరమైన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు షేక్ పకీర్, జిల్లా కార్యదర్శి ఎం డి ఎఫ్ షరీఫ్, నగర కార్యదర్శి షేక్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు



# తోట నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్.



**చిలకలూరిపేట అక్టోబర్ 15 లక్ష్యం న్యూస్**
జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోట రాజా రమేష్ తండ్రి నాగేశ్వరావు స్వర్గస్తులైనారు.పెద్దకర్మ కార్యక్రమం వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు మర్రిరాజశేఖర్,సోమేపల్లివెంకటసుబ్బయ్య,సోమేపల్లి వాసు హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట బైరా వెంకట కోటి , ఇమ్మడి జానకిపతి , బైరా శేఖర్ , ఏవీఎం సుభాని , సాతులూరి కోటి , నార్నె హనుమంతరావు , కొండ్రగుంట రామకృష్ణ , జాలాది సుబ్బారావు , దశరథ రామయ్య , నిడమానూరి హనుమంతరావు ,అత్తలూరి షరీఫ్ , పేర్ల శరత్ చంద్ , రావూరి దాసు , షేక్ మస్తాన్ పోతవరం , కొలిశెట్టి సుబ్రమణ్యం , ప్రత్తిపాటి విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం జీవితం ఆదర్శనీయం



**గుంటూరు అక్టోబర్ 15 లక్ష్యం ప్రతినిది**
భారత రాష్ట్రపతిగా శాస్త్రవేత్తగా,రచయితగా, అబ్దుల్ కలాం అందించిన సేవలు చిరస్మరణీయమని పశ్చిమ ఎమ్మెల్యే మాధవి అన్నారు. కార్పొరేటర్ బాబుతో కలిసి బుధవారం పట్టాభిపురం సెంటర్లోని కలం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాధవి. బాబు మాట్లాడారు దేశ యువతకు దిక్సూచిగా నిలిచిన మహోనీయుడు కలం అని కొనియాడారు. అలాగే భావి పౌరులకు భవిష్యత్తు నిర్దేశన చేసిన మహనీయుడు అని ప్రశంసించారు. కలాం ఆశయ సాధనకు అంకితం అవుదామని మాధవి,బాబు పిలుపునిచ్చారు

# తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**చిలకలూరిపేట అక్టోబర్ 15 లక్ష్యం న్యూస్**

భారత మాజీ రాష్ట్రపతి, మిస్సయిల్ మాన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించరు.మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ, పట్టణ మైనార్టీ నాయకుల అధ్యక్షతన డాక్టర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రైతు బజారు ఎదుట ఉన్న కలాం విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అడ్డ రోడ్డు సెంటరు వద్ద ఉన్న కలాం విగ్రహానికి కూడా పూల మాలలు వేసి నివాళులు అర్పించరు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ భారత దేశం గర్వించదగ్గ వ్యక్తులలో కలాంది ప్రముఖ స్థానమని, అటువంటి వ్యక్తులు అరుదుగా జన్మిస్తారని, అంతటి మహోన్నత వ్యక్తిని రాష్ట్రపతిగా నాడు ఎంపిక చేసిన వ్యవహారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో క్రియాశీల పాత్ర పోషించారని నేతలు గుర్తు చేసుకున్నారు. పోఖరాన్ అణు పరీక్షలో వారు పోషించిన పాత్ర మరువలేనిదని, విద్య పట్ల, విద్యా విధానం పట్ల, విద్యార్థుల పట్ల వారు ఎంతో ఆసక్తి చూపేవారని, చనిపోయే చివరి క్షణం వరకూ తనకు తెలిసిన విషయాలను భవిష్యత్ తరాలకు అందించాలని వారు ఎంతో శ్రమకోర్చి



దేశం అంతటా పర్యటించేవారని, ఎక్కడో రామేశ్వరం లో చిన్న కుటుంబం లో జన్మించి యావత్ ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేసిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని, వారి ఆశయాలకు ప్రతి భారతీయుడు పునరంకితం కావాలని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మురుకొండ మల్లిబాబు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్ష,కార్యదర్శులు బ్యాంక్ బాజీ , షేక్ రియాజ్ , మాజీ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అల్లాబక్షు, షేక్ జానీ భాషా, రఫీ, ముస్తాఫా, ముల్లా కరీముల్లా, అజహరుద్దీన్, జరీనా సుల్తానా, కూనల ప్రమీల, ఫాతిమా, నసీమా బేగం మరియు మైనార్టీ ముఖ్య నాయకులు మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి -కన్నా

**సత్తెనపల్లి,అక్టోబర్ 15(లక్ష్యం న్యూస్):**

గూగుల్ రాకతో యంగెస్ట్ స్టేట్ గా ఉన్న నవ్యాంధ్రప్రదేశ్ హైఎస్ట్ ఇన్వెస్ట్మెంట్స్ స్టేట్ గా నిలుస్తుందని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు.యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మరోవైపు మంత్రివర్యులు నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని,12 నెలలపాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2 లక్షల మందికి ఉపాధి కల్పించి అత్యధిక పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమని కన్నా తెలియజేశారు.దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్ఐను సాధించడం ఇదే తొలిసారని,హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ మారనుందని,అభివృద్ధి వికేంద్రీకరణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని కన్నా తెలియజేశారు.ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తుంది. గూగుల్ క్లౌడ్ సంస్థ నేడు మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామమని,ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతుందని,ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయని కన్నా తెలిపారు.వివిధ దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పంపేందుకు, బ్రాడ్బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుందని,ఈ సబ్ సీ కేబుల్ నెట్వర్క్ ను అంతర్జాతీయ నెట్వర్కు కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలకు గూగుల్ అనుసంధానం చేయనుంది. దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుందనీ,ఈ హబ్ లోని ఏఐ టెక్నాలజీ ద్వారా గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీ మెయిల్, యాడ్స్, క్లౌడ్ వంటి ఇతర గూగుల్ సేవలు విశాఖ నుంచే ప్రపంచానికి అందించబడనున్నాయని కన్నా తెలిపారు.దేశం మొత్తం



సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ

గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసీపీ నేతలు స్వాగతించకుండా గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గమని కన్నా విమర్శించారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు వైఎస్సార్సీపీ ఘన నివాళులు





# నివాళులర్పిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు.

**సత్తెనపల్లి,అక్టోబర్ 15(లక్ష్యం న్యూస్):**

భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగూర్ భాష ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ తులసి సాంబశివరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గుంటూరు జానీ, రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ షేక్ మాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్,పల్నాడు జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు షేక్ గోరా, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జలీల్, కౌన్సిలర్ సతీష్, గని, సిరిగిరి వెంకట్రావు, హీరా కరిముల్లా, రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి కోడిరెక్క దేవదాసు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుజ్జర్లపూడి కృపావరం, యర్రం లక్ష్మి, ట్రేడ్ యూనియన్ నాయకులు వల్లెం నరసింహారావు, తుమ్మల వెంకటేశ్వర్లు, ఖాజా,అల్ కరీం, ఖాసిం, రమణయ్య, బాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రౌడీయిజంపై కఠిన చర్యలు తీసుకుంటాం
## జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

**తెనాలి అక్టోబర్15(లక్ష్యంన్యూస్)**

రౌడీయిజం అదుపునకు అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటున్నా మని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు.తెనాలి పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు.ఆయా స్టేషన్ పరిధిలో గంజాయి, రౌడీ షీటర్ల యాక్టివిటీస్ గురించి వివరాలు తీసుకున్నారు. తెనాలి వన్టౌన్, టూ టౌన్ అలాగే రూరల్ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో ఎస్పీ మాట్లాడుతూ తెనాలి పరిసర ప్రాంతాల్లో ఇటీవల రౌడీయిజం ప్రాబ్లం పెరుగుతుందని దీనిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. అలాగే గంజాయిని అమ్మిన కొన్నా అరెస్టు చేస్తామని ఎవర్ని ఉపేక్షించబోమని ఎస్పీ చెప్పారు. అలాగే ఉమెన్స్ సేఫ్టీ విషయంలో కూడా రాజీ పడే ప్రశ్నే లేదని అన్నారు. ఇప్పటికీ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రజలు, ప్రాంతాలు ప్రశాంతంగా ఉండాలని ఎస్పీ తెలియజేశారు. ఎస్పీ తో పాటు డిఎస్పి జనార్దన రావు, పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## తోటనాగేశ్వరరావుచిత్రపటానికినివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు

**చిలకలూరిపేట అక్టోబర్ 15 లక్ష్యం న్యూస్**



జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తోట రాజా రమేష్ తండ్రి నాగేశ్వరావు స్వర్గస్తులైనారు. ఈరోజు వారి పెద్దకర్మ కార్యక్రమం వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులుహాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రములో ఉమ్మడి గుంటూరు జిల్లాఅధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , పెదకూరపాడు నియోజకవర్గ సమన్వయకర్త రామకృష్ణ, వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస రాయల్, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నిస్సంకరావు శ్రీనివాసరావు, చిలకలూరిపేట యువనాయకుడు మండలనేని చరణ్ తేజ, బంధనం జ్యోతి, ఎడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మేకల రామారావు, నియోజకవర్గాల మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## గుండ్లపల్లిలో వరి పంట పొలాల పరిశీలన

**- తగు సలహాలు, సూచనలిచ్చిన జిల్లా ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు**



వరి పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా శాస్త్రవేత్తలు

**నకరికల్లు,అక్టోబర్ 15(లక్ష్యం న్యూస్):**

నకరికల్లు మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో ఏరువాక కేంద్రం పల్నాడు జిల్లా శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీ పి. వి.సత్య గోపాల్, సమన్వయకర్త డాక్టర్ శ్రీ %వీ%. నగేష్, సహాయ వ్యవసాయ సంచాలకులు పిడుగురాళ్ల బత్తుల శ్రీకృష్ణదేవరాయలు, మండల వ్యవసాయ అధికారి కే.దేవదాసు వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో ఏరువాక కేంద్రం పలనాడు జిల్లా సమన్వయకర్త నగేష్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి చిరుపొట్ట దశలో ఉన్నది.వరిలో ప్రధానంగా ఆకు ఎండు తెగులు లక్షణాలు కనిపిస్తున్నాయి.దీని నివారణకు గాను రైతులు ఎకరానికి 20 కేజీల మ్యూరేటా ఆఫ్ పొటాష్ ఎరువులు వరి పంటలో పైపాటుగా చల్లుకోవాలనీ, పొలంలో ఉన్న నీటిని మురుగు కాలవల ద్వారా బయటికి పంపించి మరల రెండు రోజుల తర్వాత మంచి నీటిని పెట్టుకోవాలని తెలియపరిచారు . యూరియా ఎరువుల వాడకం వాయిదా వేసుకోవాలని రైతులకు తెలియపరిచారు. మొదట్లో కాపర్ హైడ్రాక్సైడ్ 53.8% డబ్ల్యూ/డబ్ల్యూ 400 గ్రాములు ం ప్లాంటోమైసిన్ 200 గ్రాములను 200 మీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరా వరి పంటపై పిచికారి చేయాలని రైతులకు తెలియపరిచారు. అలాగే వరిలో ఆకు చుట్టుపురుగు కనిపిస్తుంది. దీని నివారణకు గాను కాపర్ ఆక్సి క్లోరైడ్ ఎకరాకు 400 గ్రాములను లేదా క్లోరాంతర నీల్ ఫ్లోర్ 60 మి.లీ లేదా ఇండాక్స్ కార్బు 150 మి.లీ ను 200 లీటర్ల నీటిలో కలిపి వరి పంటపై పిచికారి చేయాలని రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు యు. ప్రియదర్శిని, సువిలా, గ్రామ రైతులు పాల్గొన్నారు..

## ఎపి మోడల్ స్కూల్ లో విజయ వంతంగా
# “గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే”



**నరసరావుపేట రొంపిచర్ల మండలం అక్టోబర్ 15 (లక్ష్యం న్యూస్)::**

రొంపిచర్ల:మండలంలో వి.రెడ్డిపాలెం గ్రామంలో గల ఎపి మోడల్ స్కూల్ లో బుధవారం నిర్వహించిన “గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే”కార్యక్రమం విజయవంతం గా జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి,ప్లే కార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. భోజనానికి ముందు, అనంతరం శుభ్రంగా చేతులు కడుక్కొవాలని అన్నారు.లేని పక్షంలో బ్యాక్టీరియా,వైరస్ లు, వ్యాధి కారక క్రిములు నోట్లోకి చేరి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు.అదే మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులచే హ్యాండ్ వాషింగ్ చేయించి, వారికి అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి



అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిసున్న దృశ్యం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాచర్ల శ్రీశైలం రోడ్ లో గల స్వామి వివేకానంద సేవాశ్రమంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి సేవాశ్రమంలో ఉన్న అబ్దుల్ కలాం యోగా సభ్యులతో కలసి విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చెంచు మహిళలకు, చిన్నారులకు వస్త్ర దానం, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ ముత్యాల పాపి రెడ్డి, శ్రీహరి, శ్రీనివాసరావు , గుంటూరు ప్రభావతి, ఇందిరా దేవి, స్వరాజ్యం, మంగమ్మ, సుందరమ్మ,అరుణ, సేవాశ్రమంలోని వృద్ధులు చిన్నారులు పాల్గొన్నారు.

## శివాలయములో కానుకల హుండీలు లెక్కింపు




**పెదకాకాని, అక్టోబర్ 15 లక్ష్యం న్యూస్**

పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో బుధవారము ఉదయం కానుకల హుండీలను తెరచి కళ్యాణ మండపము నందు లెక్కించుట జరిగినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. హుండీల లెక్కింపునకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా జ్యూయలరీ వెరిఫికేషన్ అధికారిణి పి. సైదమ్మబాయి హాజరైనారు.మంగళవారము ఉదయం 9.00 గంటలకు ప్రారంభమ్మైన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం గం.4.00 గంటల వరకు కొనసాగినది. దేవస్థానమునకు గడిచిన 77 రోజుల కు హుండీల ద్వారా రూ.36,36,324/-లు, అన్నదానము హుండీ ద్వారా రూ.2,05,399/-లు, బంగారము 0.008.500 మి.గ్రా, వెండి 0.340.000 గ్రాములు, యు.యస్.ఎ. 24 డాలర్లు, ఆస్ట్రేలియా 70 డాలర్లు, కెనడా డాలర్లు 50, ఇంగ్లాండు 10 పాండ్లు ఆదాయము వచ్చినదని దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ అన్నారుహుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్, సిబ్బంది, శ్రీ నాగేంద్ర దుర్గ దత్తసాయి సేవా సంఘం, గుంటూరు సభ్యులు,పెదకాకాని పోలీసులుపాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం ఆదర్శనీయుడు



అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిసున్న దృశ్యం




మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాడభూషి సంపత్ కుమార్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

ప్రస్తుత సామాజిక రాజకీయ పరిస్థితులను గమనించి తప్పకుండా యువత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకోవాలని మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాడభూషి సంపత్ కుమార్ అన్నారు. మెయిన్ రోడ్డు లోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం స్థానిక వి వి ఎన్ గార్డెన్స్ లో జరిగిన అబ్దుల్ కలాం 95వ జయంతి, అబ్దుల్ కలాం సేవా సమితి పదవ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అతి సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అబ్దుల్ కలాం ప్రపంచం గర్వపడేలా వారి వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దుకున్నారని, భారత రాష్ట్రపతిగా, మిస్సైల్ మాన్ గా, భారతరత్నగా తనను తాను తీర్చిదిద్దుకోవటంలో ఆయన చేసిన కృషి, నిజాయితీని మనందరం అలవర్చుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. పది రూపాయలు డాక్టర్ గా రాష్ట్రవ్యాప్తంగా పేరు పొందిన డాక్టర్ నూరిపారి విద్యార్థులను ఉత్తేజపరుస్తూ తన స్ఫూర్తివంతమైన ప్రసంగం చేశారు. చదువుకున్న దగ్గర నుండి మనం ఏర్పరచుకునే లక్ష్యం మన తల్లిదండ్రులని అలాగే సమాజాన్ని ఉద్ధరించే విధంగా ఉండాలనారు. మాచర్ల మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం మనందరికీ ఒక గొప్ప పాఠమని విద్యార్థులందరూ ఆయన స్ఫూర్తితో చదువుకునీ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పాషావలి మాట్లాడుతూ పేదరికం నుండి బయటపడి గొప్పగా జీవించడానికి కలాం ఆశయాలను మనం కొనసాగించాలనారు. ఈ కార్యక్రమంలో గురజాల మున్సిపల్ చైర్మన్ బడే జానీ, ప్రముఖ సిని పాత్రికేయుడు ప్రభు, రిటైర్డ్ డిప్యూటీ డిఇఓ రామకృష్ణారావు, కృష్ణవేణి కాలేజీ ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య, గుర్రం జాషువా మనవడు సుశీల్ జాషువా, కవి కరిముల్లా, వాసవి క్లబ్, జోన్ చైర్మన్ ఓరుగంటిచెన్నకేశవరావు, చాకలి ఐలమ్మ సేవ కమిటీ అధ్యక్షులు మన్నెం పాండు రంగారావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, బత్తుల దుర్గారావు, డాక్టర్ శాంతి బాయ్, ఆయేషా సుల్తాన,బృంగా రమణ, ఆవుల ఆంజనేయులు,నాగర్ వలి తదితరులు పాల్గొన్నారు. వికలాంగులకు సేవ చేసిన అనేకమందినీ, అతిధులను మున్సిపల్ చైర్ పర్సన్ ఉత్తమ సేవా పురస్కారాలతో సన్మానించారు.

# గురుకుల ఎస్టీ హాస్టల్‌ను తనిఖీ చేసిన

## : మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు



**చిలకలూరిపేట అక్టోబర్ 15 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని పురుషోత్తపట్నం వద్ద గల గురుకుల ఎస్టీ హాస్టల్‌ను మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, భోజనం నాణ్యతను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీ సందర్భంగా, కమిషనర్ శ్రీహరి బాబు హాస్టల్ గదులు, వంటశాల, భోజనశాలలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి, వారికి అందుతున్న విద్య, భోజనం, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా, హాస్టల్ పరిసరాలను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా, మంచి వాతావరణంలో చదువుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్‌లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.

# తోటనాగేశ్వరరావుచిత్రపటానికినివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**చిలకలూరిపేట అక్టోబర్ 15 లక్ష్యం న్యూస్**

జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తోట రాజా రమేష్ తండ్రి తోట నాగేశ్వరావు పెద్దకర్మకు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరై వారి చిత్రపటానికి ఘన నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సమన్వయకర్త నెల్లూరు సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ రఫాని, మండల పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్లు వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యభద్రత: కమిషనర్ వేణు బాబు

## 'గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే' వేళ...

## మాచర్లలో మెప్మా ఆధ్వర్యంలో పారిశుద్ధ్య అవగాహన




**మాచర్ల : అక్టోబర్ 15 (లక్ష్యం న్యూస్)**

గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే సందర్భంగా మాచర్ల పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం పరిశుభ్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ వేణు బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, పరిసరాల పరిశుభ్రత, చేతుల శుభ్రత ఆవశ్యకతపై పట్టణ ప్రజలకు దిశానిర్దేశం చేశారు.

**పరిశుభ్రతే తొలి రక్షణ:**

కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ వేణు బాబు మాట్లాడుతూ, "పరిశుభ్రమైన వాతావరణంలోనే ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమవుతుంది. ముఖ్యంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. ఎక్కడ చెత్త పేరుకుపోకుండా, మురుగు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అనేక వ్యాధులు మన దరిచేరవు" అని స్పష్టం చేశారు.

**నిత్యం చేతులు కడుక్కోవడం అత్యవసరం:**

అదేవిధంగా, వ్యక్తిగత పరిశుభ్రతలో చేతులు కడుక్కోవడం (హ్యాండ్‌వాషింగ్) యొక్క ప్రాధాన్యతను కమిషనర్ వివరించారు. "సాధారణంగా ప్రతి రోజూ ఎన్నో వస్తువులను, తాకుతుంటాం. వాటి ద్వారా సూక్ష్మక్రిములు మన చేతులకు అంటుకుంటాయి. వాటిని శుభ్రం చేసుకోకుండా ఆహారం తీసుకుంటే, ఆ క్రిములు మన శరీరంలోకి ప్రవేశించి రోగాలకు కారణమవుతాయి. అందుకే, ఆహారం తినడానికి ముందు, మరుగుదొడ్డి వాడిన తర్వాత, బయటి నుంచి వచ్చిన వెంటనే సబ్బుతో చేతులు కడుక్కోవడం అత్యంత ముఖ్యం" అని ఆయన సూచించారు. ఈ చిన్న అలవాటుతో డయేరియా, శ్వాసకోశ సంబంధిత వ్యాధులను 50 శాతం వరకు తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎం. ఎం నాగేశ్వరి, ఆర్పీలు అంజలి పలువురు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తరభారతంలో పెరుగుతున్న పారిశ్రామిక ప్రముఖులు

**ముంబై, అక్టోబరు 15, (లక్ష్యం న్యూస్):**

భారత దేశంలో 2025 సంవత్సరానికి సంపన్నుల జాబితా విడుదలైంది. ఏటా ఫోర్బ్స్ సంస్థ ఈ జాబితాను ప్రకటిస్తుంది.గత కొన్నేళ్లుగా ఈ జాబితాలో ఇద్దరు టాప్ 2లో ఉంటున్నారు. ఇక టాప్ 10లో ఉత్తర భారతీయుల ఆధిపత్యం కొనసాగుతోంది. ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ వంటి ఉత్తరాది పారిశ్రామిక ప్రముఖులు అగ్రస్థానాల్లో ఉన్నారు. ఇంధన,ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్టీల్, టెలికామ్ వంటి రంగాల్లో ఈ వ్యాపారులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర వహిస్తున్నారు. ఈ ముగ్గురు వ్యాపారులు కలిపి లక్షల కోట్లు విలువ చేసే సంపదను నిర్వహిస్తున్నారు. బిలియనీర్ జాబితాలో మూడో స్థానంలో సావిత్రి జిందాల్, నాలుగో స్థానంలో సునీల్ మిట్టల్, ఐదో స్థానంలో శివ్ నాదార్ వంటి ప్రముఖులు ఉన్నారు.సంపన్నుల జాబితాలో దక్షిణ భారత వ్యాపారులు ఒకరిద్దరే ఉంటున్నారు. టాప్ 20 స్థానాల్లో ఒక్క దక్షిణ భారతీయుడు కూడా లేడు. దీనికి కారణాలు పరిశ్రమలు పరిమితి, పెట్టుబడి వాతావరణం, వ్యవహార సరళి భిన్నత్వం. ముఖ్యంగా పెద్ద పారిశ్రామిక, ఇంధన రంగాలు ఉత్తరాది ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయి. దక్షిణాది బ్రాండ్‌లు ఐటీ, మెడికల్, వినోద రంగాల్లో విజయవంతమవుతున్నప్పటికీ, విస్తృత ఆర్థిక శక్తి నిలిచేందుకు పెద్ద పారిశ్రామిక పెట్టుబడులు తక్కువగా ఉండటం వలన ఈ పరిస్థితి నెలకొంది.అయితే ఐటీ హబ్స్,



స్టార్టప్‌లు, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో దక్షిణాది వ్యాపారులు పెద్ద పురోభాగాన్ని తీసుకున్నారు. కొత్త ఆవిష్కరణలు, డిజిటల్ సేవలు, సాంకేతిక రంగాల్లో వేగంగా ప్రగతిని సాధిస్తున్నారు. ఈ రంగాల్లో పెరుగుదలతో సమీప భవిష్యత్తులో వారి ప్రాధాన్యత మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.ఉత్తర భారత దేశం ఒక వైపు అగ్రి?ఇండస్ట్రీ, ఎనర్జీ,ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో గొప్ప నిపుణత కలిగి ఉంది. కొన్ని రాష్ట్రాలు (ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్) భారీ పారిశ్రామిక కేంద్రాలు. రిలయన్స్, అద్దానీ గ్రూప్ వంటి దిగ్గజ సంస్థల కేంద్రాలు ఈ ప్రాంతంలో ఉండటం ఈ ప్రాంత ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తుంది. టెలికామ్యునికేషన్, బటాయిల్, స్టీల్, మైనింగ్ రంగాలు ఉత్తరాదిలో బలంగా ఉన్నాయి.పశ్చిమ భారత ప్రాంతాలు (గుజరాత్, మహారాష్ట్ర) వినియోగ వస్త్రాలు, రసాయనాలు, ఆటోమోటివ్, పవర్ ఉత్పత్తి రంగాల్లో ఆశ్చర్యకరమైన అభివద్ధి సాధించాయి. గుజరాత్ వాణిజ్య కేంద్రం, మహారాష్ట్ర ముంబై ఫైనాన్షియల్ హబ్‌గా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ స్థానం దక్కించుకున్నాయి.ఇస్టర్డ్ ప్రాంతం (పశ్చిమ బెంగాల్, ఒడిశా, భువనేశ్వర్) ఇంధన, సహజ వనరుల సేకరణ, త్రైవతి ప్రాసెసింగ్ రంగాల్లో విశేష ప్రగతి సాధించి, భారతదేశ ఆర్థిక విస్తృతిని విస్తరించడంలో సహకరిస్తుంది. ఇక్కడ పారిశ్రామిక సంస్థల పునఃసంస్కరణలు, ఆధునిక దిగుమతులు ప్రాప్తి చెందుతున్నాయి.భారత ఆర్థిక రంగం వివిధ రాష్ట్రాల్లో విభిన్న రంగాలు అధిపతులుగా నిలుస్తూ, దేశ అభివృద్ధికి దోహదపడుతోంది. ఉత్తరాది పరిశ్రమలు, పశ్చిమాది వాణిజ్యం, దక్షిణాది సాంకేతికత, ఇటీవలి స్టార్టప్ సంస్కృతులు భారత ఆర్థిక వృద్ధికి భాగస్వామ్యమవుతున్నాయి. 2025లో భారతదేశపు ధనవంతుల సంపద మొత్తం 1 ట్రిలియన్ డాలర్ల చుట్టూ ఉండగా, గత సంవత్సరం తో పోలిస్తే 9% తక్కువగా నమోదైంది. ఈ తగ్గుదల స్టాక్ మార్కెట్ చిరకాల ఒత్తిళ్లు కారణంగా కలిగింది. ఐటీ, ఇంధన, వాణిజ్య రంగాల్లో రూపాయిలో మిశ్రమ ప్రభావాలు కనిపిస్తున్నాయి.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలు

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, బహుమతుల

**మాచర్ల:అక్టోబరు 15 (లక్ష్యం న్యూస్):**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని గాలిబ్ ఉర్దూ పాఠశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పల్నాడు జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు అమ్మ జిలానీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు వల్లేపు కృపారావు , గుడిపల్లి కృష్ణమోహన్ , కామినేడి హనుమంతరావు , జే. ఆదిత్య , జి. ఫణి భూషణ్ , మైనార్టీ మోర్చా నాయకులు షేక్ ఖాసీం పీర్ , షేక్ దరియా పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ షాహినా , స్కూల్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో పాలుపంచుకున్నారు.



# రిజర్వేషన్లు తేలిన తర్వాతే ఎన్నికలు

**హైదరాబాద్, అక్టోబరు 15, (లక్ష్యం న్యూస్):**

హైకోర్టు బ్రేక్ వేసినా, బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కు తగ్గేదే లేదంటోంది తెలంగాణ ప్రభుత్వం. తాజాగా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 9పై ఇటీవల హైకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. పూర్తి ఆర్డర్ కాపీని పరిశీలించిన తరువాత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక ఎన్నికలకు వెళితే పరువుపోవడం ఖాయమనే అభిప్రాయంలో హస్తం నేతలున్నట్లు సమాచారం. అలా అని స్థానికసంస్థల ఎన్నికలను వాయిదా వేస్తే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు విషయంలో నష్టపోతామనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.బీసీలకు 42శాతం రిజర్వేష్ల హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన సర్వే చేపట్టారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే నివేదిక ఆధారంగా రాష్ట్రంలో బీసీలు 57.6శాతం ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఈ లెక్కల ఆధారంగానే 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో9 విడుదల చేశారు. ఇంతా చేసి ఇప్పుడు హైకోర్టు తీర్పుతో ఆగిపో?తే , చేసిందంతా వృథా అని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికలకు వెళితే రిజర్వేషన్ల తంటా, కాదని వదిలేస్తే నిధుల కొరత. ఇవి రెండూ కాకుండా ముచ్చటా మూడో ఆప్షన్ బెస్ట్ అని భావించింది రేవంత్ సర్కార్. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేయడం ద్వారా హైకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయడంతోపాటు 42శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించే?ందుకు వ్యూహా?త్మకంగా ముందుకెళుతోంది.ఏం చేద్దాం.. సుప్రీం కో?ర్టులో మళ్లీ ఎదురుదెబ్బ తగలకుండా ఎలా ముందుకెళదామంటూ తాజాగా జూమ్ మీటింగ్ నిర్వహించారు సీఎం, మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయా?ల్లో భాగంగా ఈరోజు పీసీసీ ఛీఫ్ తోపాటు ఇద్దరు మంత్రులు ఢిల్లీ వెళ్లారు. ఇప్పటికే అడ్వకేట్ జనరల్ తోపాటు న్యాయనిపుణులతో చర్చించిన తరువాత హైకోర్టు తీర్పుపై ఆగాల్సిన అవసరం లేదని భావించినట్లు సమాచారం. రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణలో సుప్రీం కోర్టుకు వెళ్లడం సరైన నిర్ణయమని న్యాయనిపుణులు ఇచ్చిన సలహాల ఆధారంగా స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఎస్సీ 15, ఎస్టీ 10 ,బీసీలకు 25 శాతం రిజర్వేషన్లు ఇస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు స్పెషల్ లీవ్ పిటీషన్ పై సుప్రీం కోర్టు ఎలా స్పందిస్తో చూసిన తరువాత , సుప్రీం తీర్పుపై ఈనెల 16వ తేదిన మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి, తదుపరి కార్యచరణపై చర్చించాలని భావిస్తోంది. అన్ని కులాలకు కలిపి 50శాతంకు మంచి రిజర్వే?షన్లు దాటరాదని అనేక కేసుల్లో ఇప్పటికే సుప్రీం కోర్టు తెలిపింది. అయితే బీసీలకు రిజర్వేషన్లు పెంచే క్రమంలో కమిషన్ ఏర్పాటు చేయడం, బీసీ లెక్కలు సర్వే ఆధా?రంగా తేల్చడం ఇక్కడి వరకూ పద్ధతి ఫాలో అయిన ప్రభుత్వం , మూడో చిక్కుముడి వద్దే ప్రస్తుతం ఆగిపోంది. అదే కొత్త రిజర్వేషన్ల మొత్తం ఏకంగా 67శాతానికి చేరుతున్నాయి. 50శాతం దాటకూడదని సుప్రీం చెప్పింది. ఈ చిక్కుముడి వీడేందుకు న్యాయసలహాలను తీసుకుని , తమ వాదనలు సుప్రీం సమర్థించే లెక్కలతో ఈసారి పక్కాగా ముందుకెళుతోంది తెలంగాణ ప్రభుత్వం.ఇదిలా ఉంటే అధికార పార్టీ బీసీ నేతలల్లో మాత్రం స్థానిక ఎన్నికలకు వెళ్లామంటే అది బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే అనే పట్టుదల కనిపిస్తోంది. లేదంటే ఇంతా చేసి ఇతర పార్టీలకు విమర్శనాస్త్రాలు మనమే ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు.రిజర్వేషన్లపై ప్రభుత్వం పాట్లు ఇలా ఉంటే, స్థానిక ఎన్నికలు ఆపాల్సిన పనిలేదని, 42శాతంలో బీసీలకు ఇప్పటికే ఉన్న 25శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తూ మిగతా 17శాతం జనరల్ కేటాయించి ఎన్నికలు నిర్విహించుకోవచ్చని హైకోర్టు తీర్పులో స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ముందుకెళ్లే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే స్థానిక ఎన్నికల నిర్వహణ ఆలస్యం జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఇంకా మరిం సాగదీయడం సరికాదని భావించిన ఎన్నికల సంఘం హైకోర్టును సంప్రదించిన తరువాత ఎన్నికల ప్రక్రియ తిరిగి ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# రక్షిత మంచినీటి స్టోరేజ్ట్యాంక్, ఫిల్టర్ బెడ్లను పరిశీలించిన సిపిఐ నాయకులు

**పెదకాకాని, అక్టోబర్15 లక్ష్యం న్యూస్**

భారత మంచినీటికమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం వెనిగండ్ల గ్రామ రక్షిత మంచినీటి స్టోరేజ్ ట్యాంక్, ఫిల్టర్ బెడ్లను పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అధ్యక్షత వహించగా జిల్లా సిపిఐ కార్యదర్శి కోట మాల్యాద్రి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి లు మాట్లాడుతూ వెనిగండ్ల గ్రామంలో రెండు ఫిల్టర్ బెడ్లకు గాను ఒక ఫిల్టర్ బెడ్ మాత్రమే పని చేస్తూ ఉందని అంతేకాకుండా గ్రామంలో రోజు మార్చి రోజు త్రాగునీరు అందించడం జరుగుతుందని గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్టోరేజీ ట్యాంకులో వాటర్ నిల్వ సరిపోక ప్రక్క చెరువులోని నీళ్లను స్టోరేజ్ ట్యాంక్ లోకి ఇంజన్ల ద్వారా తోడటంతో పాటు బోరు బావుల ద్వారా గ్రామానికి నీటి సరఫరా చేయటం జరుగుతుందన్నారు. గ్రామ అవసరాలకు సరిపడా త్రాగునీరు అందించాలంటే గుంటూరు ఛానల్ నుండి పైపులైన్ల ద్వారా స్టోరేజ్ ట్యాంక్ ను నిప్పించడంతోపాటు రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో ఉన్న అన్ని చెరువులలో నీటిని నింపి జిల్లావ్యాప్తంగా త్రాగునీరు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరము పంచాయితీ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కౌలు రైతు



సంఘం కార్యదర్శి విటల్రెడ్డి వెనిగండ్ల సిపిఐ కార్యదర్శి షేక్ బాసిదు సహాయ కార్యదర్శి సొలస వెంకటేశ్వరరావు రామిశెట్టి శ్రీనివాసరావు బి బాబురావు నౌడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైసీపీ కార్యాలయంలో అబ్దుల్ కలాం కు ఘన నివాళులు

**గుంటూరు అక్టోబర్ 15 లక్ష్యం ప్రతినిధి**

శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ ను ప్రపంచంలోనే అ అగ్రగామిగా నిలిపిన ఘనత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం దేనని ఎమ్మెల్సీ చంద్రగిరి యేసు రత్నం,మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గార్డెన్స్ లోని వైయస్సార్ కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో జరిగిన కలాం జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.తూర్పు కన్వీనర్ నూర్ ఫాతిమా, తాటికొండ కన్వీనర్ వజ్రా బాబు తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రపతిగా దేశానికి అబ్దుల్ కలాం అందించిన సేవలను స్లాగించారు. అలాగే శాస్త్రవేత్తగా ఆయన సాంకేతిక ప్రతిభను కొనియాడారు.రచయితగా పలు పుస్తకాలు రచించి భావితరాలకు,యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. కన్న కలలను సహకారం చేసుకునేందుకు నిత్యం కష్టపడాలని కలం పలికిన సూక్తులు, భావి పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును కల్పిస్తాయని ఎమ్మెల్సీ యేసు రత్నం మాజీ ఎంపీ మోదుగుల పేర్కొన్నారు

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
గురువారం, 16-10-2025

# లిక్కర్ స్కామ్ వైసీపీ వైపు టర్న్ అవుతుందా?

**విజయవాడ, అక్టోబరు 15, (లక్ష్యం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. జోగి రమేష్ ఈ కేసులో ప్రధాన కారకుడుగా ఏ1 నిందితుడు జనార్ధన్ రావు చేసిన ఆరోపణలు ఇప్పుడు ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయి. తాను వైసీపీ హయాంలోనే నకిలీ మద్యాన్ని తయారు చేశానని జనార్ధన్ రావు ఎక్సైజ్ విచారణలో తెలిపారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ఆ కార్యక్రమాన్ని మానేశానని చెప్పుకొచ్చారు. అయితే జోగి రమేష్ ఫోన్ చేసి టీడీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు తిరిగి నకిలీ మద్యం తయారు చేయాలని చెప్పడంతోనే తాను తిరిగి ఈ పనికి పూనుకున్నానని నిందితుడు జనార్ధన్ రావు చెప్పడం వైసీపీని ఇబ్బందుల్లోకి నెట్టేలా కనిపిస్తుంది.ములకలచెరువు మద్యం కల్తీ మద్యం కేసులో జనార్ధన్ రావు సంచలన విషయాలు వెల్లడించారు. జనార్ధన్ రావు వీడియో ఒకటి బయటకు రావడంతో సంచలనంగా మారింది. మాజీ మంత్రి జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, టీడీపీ అధికారంలోకి రాగానే ఆపానని జనార్ధన్ రావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. తనకు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జోగి రమేష్ ఫోన్ చేసి నకిలీ మద్యాన్ని తయారు చేయాలని కోరినట్లు జనార్ధన్ ఎక్సైజ్ అధికారుల విచారణలో తెలిపినట్లు ఆ వీడియోలో జనార్ధన్ రావు చెప్పడాన్ని బట్టి చూస్తే జోగి రమేష్ చుట్టూ కల్తీ మద్యం ఉచ్చు ఆయన చుట్టూ బిగుసుకుంటుందని చెప్పొచ్చు. మరొకవైపు జనార్ధన్ రావు ఫోన్ పోయిందని చెప్పినా సిమ్ ను యాక్టివ్ చేసే పనిలో ఎక్సైజ్ అధికారులున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యం కేసులో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మొన్ననే జోగి రమేష్ అన్నారు. కొందరిని ఇరికించే కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. దానికి తగినట్లుగానే జనార్ధన్ రావు కూడా జోగి రమేష్ పేరు చెప్పడంతో ఆయనను విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. జోగి రమేష్ ను ఎప్పుడైనా అదుపులోకి తీసుకోవచ్చున్న ప్రచారం జరుగుతుంది. 2021లోనే విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేశానని జనార్ధన్ ఒప్పుకోవడం, జోగి రమేష్ ప్రమేయం ఉందని చెప్పడంతో



నకిలీ మద్యం కేసు వైసీపీ వైపు టర్న్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది. వైసీపీ నేతలు మాత్రం జనార్ధన్ రావు వీడియో చూస్తుంటే కుర్చీలో కూర్చోబెట్టి కావాలని చెప్పించినట్లు కనపడుతుందని అంటున్నారు. తమపై బురదను కడుక్కోలేక వైసీపీపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

### చాట్ లీక్... కలకలం

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు మరో సంచలన ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడు జనార్దన్ రావు , మాజీ మంత్రి జోగి రమేష్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్ లీక్ అవ్వడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ చాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, రాజకీయ వర్గాల్లో పెను కలకలం సృష్టిస్తోంది.

### – చాట్‌లో వెల్లడైన సంచలన విషయాలు

వాట్సాప్ చాట్ ప్రకారం.. వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీకి పాల్పడినట్లు నిందితుడు జనార్దన్ రావు అంగీకరించాడు. ఈ చాట్‌లో బయటపడిన కీలక అంశాలు ఇవీ.వ్యాపారం ఆపమని ఆదేశం: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, జోగి రమేష్ ఆదేశాల మేరకే నకిలీ మద్యం వ్యాపారం ఆపేశామని జనార్దన్ రావు వెల్లడించారు.తిరిగి ప్రారంభించమని ఆదేశం: ఏప్రిల్ 2025లో జోగి రమేష్ ఫోన్ చేసి, "టిడిపి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చేలా మళ్లీ తయారీ మొదలు పెట్టు" అని చెప్పినట్లు చాట్‌లో స్పష్టంగా ఉంది. తంబళ్లపల్లి నియోజకవర్గంలో సూచన: అక్కడి నుంచి మొదలుపెడితే చంద్రబాబు ప్రభుత్వంపై బురద జల్లవచ్చు అని జోగి రమేష్ సూచించినట్టు వివరించారు.వేర్వేరు పేర్లతో గదులు అద్దెకు తీసుకుని, మద్యం తయారీకి యంత్రాలు ఏర్పాటు చేశారు. దీని తర్వాత సాక్షి మీడియా ముందు ఉంచి లీక్ ఇచ్చి రైడ్ చేయించడం, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్లాన్‌ను ఈ చాట్‌లో స్పష్టంగా వెల్లడించారు.జనార్దన్ రావు ఫిర్యాదు ప్రకారం, జోగి రమేష్ చిన్నప్పటి పరిచయాన్ని అడ్డుపెట్టుకుని నమ్మించి మోసం చేశాడని పేర్కొన్నాడు. అలాగే, ఈ వ్యవహారంలో జై చంద్రారెడ్డికి అసలు సంబంధం లేదని స్పష్టం చేశాడు.

### –జోగి రమేష్ స్పందన..

ఈ వ్యవహారంపై జోగి రమేష్ మొదట స్పందిస్తూ, జనార్దన్ రావు ఎవరో తనకు తెలియదని, తనపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆ తర్వాత, పరిచయం ఉన్నప్పటికీ స్నేహితుడేమీ కాదని, జనార్దన్ తన ఇంటికి రాలేదని, సంబంధం లేని విషయాలను వెల్లడించాడని తెలిపారు.ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఏలూరు రేంజ్ ఐజీ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయబడింది. సిట్ అధికారులు ఇప్పటికే సీసీ ఫుటేజీలను సేకరించినట్లు సమాచారం. జోగి రమేష్‌పై ఆరోపణలు, అసలు కుట్రదారులు ఎవరు అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

### – రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం స్పందన

మాజీ మంత్రి జోగి రమేష్ పేరు తెరపైకి రావడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్ర జరిగిందన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద సంచలనం సృష్టించాయి. ప్రభుత్వం ఈ వ్యవహారంపై కఠినంగా ఉండాలని, ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉన్నా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెను దుమారం రేపనుంది. జనార్దన్ రావు?జోగి రమేష్ చాట్ లీక్, ఇతర సాక్ష్యాలు సిట్ దర్యాప్తుకు మార్గం చూపుతున్నాయి. ఈ కేసులో వచ్చే రోజుల్లో రాజకీయ పరిణామాలు, అధికారుల చర్యలు రాష్ట్రంలో ప్రధాన అంశాలుగా మారనున్నాయి.

# హౌసింగ్ ఎండీగా నూతన బాధ్యతలు చేపట్టిన అరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసిన : యూనియన్ నాయకులు మరియదాసు




**మాచర్ల రూరల్ : అక్టోబర్ 15( లక్ష్యం)** హౌసింగ్ శాఖ నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అరుణ్ కుమార్ ఐఏఎస్ , స్టేట్ యూనియన్ నాయకులు సాతులూరి మరియాదాసు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, నూతన బాధ్యతల్లో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
రాష్ట్రంలో హౌసింగ్ కార్యకలాపాల అమలు తీరు, ఉద్యోగుల సంక్షేమం తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. నూతన ఎండీగా అరుణ్ కుమార్ గారు బాధ్యతలు చేపట్టడం పట్ల యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్స్ టి. అలీ, జక్కా అమరలింగేశ్వర్ రావు, ఎం. మహేంద్రకుమార్, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై రూరల్ పోలీసుల దాడి

## - ఆరుగురి అరెస్ట్, రూ. 5100/- స్వాధీనం




**చిలకలూరిపేట అక్టోబర్ 15 లక్ష్యం న్యూస్** మండలం లోని పోతవరం గ్రామ పొలాల్లో రహస్యంగా పేకాట (కోత ముక్క) ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ( పి ఎస్ ఐ ) ఆర్. శ్రీకాంత్ , వారి సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేసి పట్టుకున్నారు.పోలీసులు వారి వద్ద నుండి పేకాటకు సంబంధించిన రూ. 5,100/- (ఐదు వేల నూరు రూపాయలు) నగదుతో పాటు, వారు ఉపయోగించిన నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.పేకాట ఆడుతున్న ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం దర్యాప్తు చేస్తున్నారు. పి.ఎస్.ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఎక్కడైనా పేకాట లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఉపాధిహామీ శ్రామికులకు ఇకెవైసి తప్పనిసరి.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపిడి సత్యనారాయణ

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :** ఉపాధిహామీ శ్రామికులకు ఇకెవైసి తప్పనిసరిగా చేయించాలని గురజాల ఏపిడి జి. సత్యనారాయణ ఆదేశించారు. స్థానిక ఉపాధిహామీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ సమీక్షా సమావేశంలో ఏపిడి మాట్లాడుతూ మండలంలో మొత్తం 22000 మంది యాక్టివ్ ఉపాధి హామీ శ్రామికులకు ఇకెవైసి చేయవలసి ఉండగా ఇప్పటివరకు 14000 మందికి ఇకెవైసి చేయుటం జరిగిందని, మిగిలిన వారికి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిదంగా నీటి సంరక్షణ పనులు. ఫారం పౌండ్ లు, సోక్ పిట్స్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లను గుర్తించి ఎస్టిమేట్స్ జెనరేట్ చేయాలని ఏపివో నాగ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమము లో గురజాల క్లస్టర్ సిబ్బంది, మాచర్ల ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్, జెఈ గోపి పాల్గొన్నారు.

# సైడ్ కాలువకు శంకుస్థాపన చేసిన కౌన్సిలర్ జంగా సుజాత వినాయక





**చిలకలూరిపేట అక్టోబర్ 15 లక్ష్యం న్యూస్** అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణం లోని 38 వార్డు మదర్ థెరీసా కాలనీలో ని కోడిగుడ్ల బజార్ సైడ్ కాలవ శంకుస్థాపన కార్యక్రమం కౌన్సిలర్ జంగా సుజాత వినాయక రావు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు వైసిపి దోచుకోవటం దాచుకోవటమే ఒక వ్యాపారంగా పనిచేశారు. ప్రజలను అభివృద్ధిని గాలికి వదిలేశారు మనందరి క్షేమం కోరుకునే మన నాయకుడు ప్రత్తిపాటి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూన్నారని అన్నారు. ఎప్పుడైనా సరే అభివృద్ధి అనే మాట ఉంది అంటే ఆ మాటకి నిలువెత్తు రూపం ప్రతిపాటే అని జంగా వినాయకరావు, వార్డు కౌన్సిలర్ జంగా సుజాతఅన్నారు.గత ఐదు సంవత్సరాలు వైసిపి వారు మా కాలనీ అభివృద్ధి గురించి పట్టించుకున్న దాఖలు లేవు ప్రతిపాటి పుల్లారావు గెలిచిన వెంటనే జంగా వినాయక రావు, కౌన్సిలర్ సుజాత చొరవతో మా కాలనీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని,మా బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకులు మాకు దొరకడం మేము చేసుకున్న అదృష్టం అంటూ అవార్డు ప్రజలు ఆనందంవ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద చైతన్య భారతి ఘన నివాళులు..





స్ఫూర్తి ప్రదాత డాక్టర్ అబ్దుల్ కలాంకు సత్తెనపల్లి

సత్తెనపల్లి,అక్టోబర్ 15(లక్ష్యం న్యూస్):సత్తెనపల్లి స్వామి వివేకానంద చైతన్య భారతి ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ రోడ్డులోని అబ్దుల్ కలాం విగ్రహం వద్ద ఈరోజు ఉదయం నిర్వహించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో స్వామి వివేకానంద చైతన్య భారతి సభ్యులు ప్రతాపసింహ శాస్త్రి మాట్లాడుతూ.. క్షిపణుల, ఉపగ్రహాల రూపకల్పనతో మనదేశాన్ని శక్తివంతమైన, సమృద్ధి చెందిన దేశంగా మలచిన క్షిపణి పితామహులు, మహా తపస్వి డా.ఏపీజే అబ్దుల్ కలామ్ అని పేర్కొన్నారు.సంస్థ ఉపాధ్యక్షులు పుట్టి సాంబశివరావు ప్రసంగిస్తూ.. అబ్దుల్ కలాం వంటి శ్రేష్టమైన వ్యక్తిని గుంటూరు, మార్టూరులలో ప్రత్యక్షంగా కలిసే అవకాశం, అదృష్టము నాకు లభించిందనీ, వారు అందించిన స్ఫూర్తి రాబోయే తరాలకు మంచి ప్రేరణ ఇవ్వగలదనీ, మారుమూల గ్రామంలో జన్మించి స్వయంకృషితో భారత రాష్ట్రపతిగా ఎదిగిన డాక్టర్ కలాం ఉన్నత విలువలను తన జీవితంలో ఆచరించిన ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో సంస్థ సభ్యులు శ్రీ వేదాద్రి, అన్నం కృష్ణ, రవికుమార్లు కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ సభ్యులు అబ్బూరి సత్యనారాయణ మాట్లాడుతూ.. యువత పెద్ద పెద్ద కలలు కని, వాటిని సాకారం చేసుకొనుటకు నిరంతరం శ్రమించాలని కోరారు. మరో సభ్యులు రవికుమార్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలనే కాక వారి వ్యక్తిత్వాన్ని కొనియాడుతూ, మహనీయుల జీవితాలను ప్రస్తుత, రాబోయే తరాలకు అందించి వాటి ద్వారా ప్రేరణ కలిగిచాలనే ఉద్దేశంతో స్వామి వివేకానంద చైతన్య భారతి అనే సంస్థను సత్తెనపల్లిలో డాక్టర్ జి శ్రీధర్ అధ్యక్షతన స్థాపించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, చలువాది సత్యనారాయణ, ఏడుకొండలు, రెడ్ క్రాస్ పట్టణ అధ్యక్షులు ఆళ్ల శేఖర్, ఆర్ఎస్ఎస్ సభ్యులు రాంబాబు, ఆనంద్ ,కృష్ణమోహన్, హరేరామ్ ,ఏజీకేఎం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాపుగంటి రత్తయ్య, సభ్యులు వెంకటేశ్వరరావు, వీరారెడ్డి, వెంగళరెడ్డి, సుధాకర్ , జాకిర్, హైదర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ముగింపులో అబ్దుల్ కలాం విగ్రహమునకు విచ్చేసిన సభ్యులందరూ పుష్పాంజలి ఘటించారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95 వ జయంతి ఉత్సవాలు

# చెంచు మహిళలకు, చిన్నారులకు వస్త్ర దానం మరియు అన్నదానం.

**మాచర్ల రూరల్ ( లక్ష్యం న్యూస్)** స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాచర్ల శ్రీశైలం రోడ్ లో గల స్వామి వివేకానంద సేవాశ్రమంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో భాగంగా, స్వామి వివేకానంద సేవాశ్రమం లో ఉన్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి విగ్రహానికి ముందుగా ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మరియు యోగా సభ్యులు పూలదండ వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ, చిన్నతనం నుంచి పేదరికం లోనే ఉండి విద్యను అభ్యసించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ఆ మహానుభావుడిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చాలా నిరాడంబరంగా, నిస్వార్ధంగా ఆయన భారతదేశానికి అందించిన సేవలు వెలకట్టలేనివి అని కొనియాడారు. జాతీ, కుల, మత, వర్గ బేధం లేకుండా భారతదేశానికి ఆయన అందించిన సేవలు ఈ ప్రపంచానికి ఒక ఆదర్శమని గోవిందరెడ్డి గుర్తు చేశారు.నేటి బాలలే రేపటి పౌరులు అని ఆయన నమ్మేవారని, ఎక్కడికి వెళ్ళినా గాని విద్యార్థులతోనే సమయాన్ని గడిపి తమ యొక్క జ్ఞానాన్ని విద్యార్థులకు అందించే పనిలోనే ఉండేవాడని తెలిపారు. చివరి దశలో కూడా ఒరిస్సాలోని ఐఏఎం షిల్లాంగ్ లో తమ ప్రసంగాన్ని విద్యార్థులకు అందిస్తూ కుప్పకూలిపోయిన ఆ మహానుభావుడిని మనందరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు."కలలు కనండి, ఆ కలలను సాకారం చేసుకోండి" అన్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి సూక్తులను ప్రత్యేకంగా యువత, విద్యార్థులు తూచా తప్పకుండా పాటించి ఆ మహాను భావుడు కన్న కలలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం కోసం జీవితాంతం పోరాడాలన్నారు. అంతే కాకుండా, "మన పుట్టుక ఎలా ఉన్నా కానీ మన మరణం మాత్రం చరిత్ర సృష్టించేది లాగా ఉండాలి" అని కలాం గారు చెప్పినటువంటి సూక్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా



తీసుకోవాలని తెలియపరిచారు.అనంతరం, స్వామి వివేకానంద సేవాశ్రమం పక్కన ఉన్నటువంటి చెంచు మహిళలకు, చిన్నారులకు వస్త్ర దానం మరియు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ ముత్యాల పాపి రెడ్డి గారు, శ్రీహరి గారు, శ్రీనివాసరావు గారు, గుంటూరు ప్రభావతి గారు, ఇందిరా దేవి గారు, స్వరాజ్యం గారు, మంగమ్మగారు, సుందరమ్మ గారు, అరుణ గారు మరియు సేవాశ్రమంలోని వృద్ధులు, చిన్నారులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO